ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 23.08.2025 | సంపుటి : 12 సంచిక : 35 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# జస్టిస్ సుదర్శన చక్రం దేశానికి సముచితం



## ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్‌తో దేశవ్యాప్తంగా చర్చ

### సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై పలుసర్వేల్లో దీటైన పోటీగా వెల్లడి

నిష్పక్షపాతం, జవాబుదారీతనం, హక్కులు, విలువలు పతనమవుతున్న సంధి దశలో 'ఇండియా' కూటమికి దొరికిన ఓ అస్త్రం.. యావత్ భారతావణిని మళ్లీ ఒక్కటి చేస్తుందనే ఆశలు చిగురిస్తున్నాయి. మహనీయులు కలలుగన్న మహోన్నత ఆశయాలను ముందుకు నడిపించే సాధకుడిగా కోట్లాది హృదయాలు ఆశాభావంతో ఉప్పొంగుతున్నాయి. మతోన్మాదుల చేతుల్లో మసకబారుతున్న రాజ్యాంగపు వ్యవస్థలకు ఆయనే సస్యరక్షకుడిగా.. సరైన యోధుడిగా భావిస్తున్నాయి. అణగారినవర్గాలకు 'సమన్యాయం' అందించేలా అవిరళ కృషిచేసిన న్యాయకోవిదుడి చేతుల్లోనే రాజ్యాంగ పరిరక్షణ మళ్లీ సాధ్యమవుతుందని, కోట్లాది గొంతుకగా ఈ 'సుదర్శన' చక్రం స్వేచ్ఛా, సమానత్వానికి మళ్లీ బాటలు వేస్తుందని ఆశిస్తున్నాయి. పార్టీలతో ప్రమేయం లేని ఆయన అరవైశాతం పైగా మద్దతు తెలిపిన దేశప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు నడుం బిగించడం చరిత్రలో ఓ కీలక ఘట్టం..! ఆయన అభ్యర్థిత్వాన్ని మేధావులు, విద్యావంతులు, యువత సైతం స్వాగతిస్తుండటం దేశానికి సముచితం..!!

జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి (తెలంగాణ)

- ఈ ఎన్నిక ఓట్ చోరీ వర్సెస్ రాజ్యాంగ పరిరక్షణ
- లౌకిక భారతదేశం,సాంప్రదాయిక భావజాలం మధ్య పోరాటం
- ఇదొక ఆదర్శప్రాయమైన యుద్ధం..
- అరవైశాతంపైగా మద్దతు పలికిన ప్రజల గొంతుకగా 'బీఎస్‌ఆర్'
- ప్రత్యర్థులను విమర్శించబోనని ప్రకటించిన మొదటివ్యక్తి
- ప్రజలహక్కులు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణగా ఆయనొక అస్త్రం
- స్వేచ్ఛ, సమానత్వంపై సంపూర్ణ అవగాహన కలిగిన నిపుణుడు
- నిర్ణయాన్ని స్వాగతిస్తున్న విద్యావంతులు, మేధావులు

వార్త 2 లో..



ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి. చిత్రంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, శరద్ పవార్ ఇతర ఇండియా కూటమి నేతలు

## స్థానిక సంస్థల ఎన్నికలపై సర్కారు కసరత్తు

### 25న మంత్రివర్గసమావేశం • నిర్ణయం తీసుకునే అవకాశం




హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరోవైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించే వీలుం ది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా కేబినెట్ సమావేశం నిర్ణయం తీసునే అవకాశం ఉంది.

## అసెంబ్లీలో చర్చించాకే ఘోష్ నివేదికపై చర్యలు

- శాసనసభలో చర్చించాకే ముందుకెళతాం
- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం
- నివేదికను వెబ్‌సైట్ నుంచి తొలగించండి
- కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- విచారణ నాలుగు వారాలకు వాయిదా
- కేసీఆర్, హరీశ్‌లకు చుక్కెదురు



హైదరాబాద్,ఆగస్ట్22(జనంసాక్షి): మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీశ్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్

### కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ

కేసీఆర్‌తో పార్టీ నేతల భేటీ..

3 లో..

## సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత



- వృద్ధాప్య అనారోగ్యసమస్యలతో తుదిశ్వాస విడిచిన సీపీఐ అగ్రనేత
- దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయాం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25న సుధాకర్‌రెడ్డి జన్మించారు. 1998, 2004 లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ పార్ల మెంట్ స్థానం ఎంపీగా నుంచి ఎన్నిక య్యారు. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్య దర్శిగా పదవిలో కొనసాగారు. సుర వరం సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతం త్ర్య సమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నారు. సుధాకర్‌రెడ్డి 1974లో విజయలక్ష్మిని వివాహం చేసున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కర్నూలులోని ఉస్మానియా కళాశాల నుంచి బీఏ చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాల యంలో ఎల్‌ఎల్‌బీ పట్టాపొందారు.

**పాఠశాల స్థాయి నుంచే పోరాటం..**

1968లో ఎల్‌ఎల్‌ఎమ్‌లో చేరినప్పటికీ విద్యార్థి నాయకుడిగా కొనసాగడంతో దాన్ని పూర్తి చేయలేకపోయారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1957లో కర్నూలులో చదువుతున్న సమయంలో

మిగతా 2లో..

## కేకు కోయాల్సిన బాలుడు తలకొరివి పెట్టడం తీవ్రంగా కలచి వేసింది

భావోద్వేగానికి గురైన జస్టిస్ నగేష్

- విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా !
- లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి
- కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో హైకోర్టులో న్యాయమూర్తి ఆదేశం

2 లో..

## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు .. అప్రమత్తమై పట్టుకున్న సిబ్బంది

2 లో..



## తెలంగాణ వైద్యశాఖలో ఖాళీల భర్తీకి పచ్చజెండా

### 1,623 పోస్టులకు నోటిఫికేషన్..

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి శుక్రవారం సాయంత్రం నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో 1616, ఆర్టీసీ ఆస్పత్రుల్లో 7 పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సెప్టెంబర్ 8 నుంచి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం పోస్టుల భర్తీ పూర్తయితే తెలంగాణ వైద్య

మిగతా 2లో..

## ఎస్‌ఐఆర్ ఓటరు ఫ్రెండ్లీగా ఉండాలి

- తొలగించిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలి
- బీహార్ ఓటరు సవరణ వివాదంలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు



2లో..

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

- ప్రతీ వార్డులో నిర్దేశిత స్థలాల్లోనే అందుకు ఏర్పాట్లు చేయాలి
- వీధికుక్కల బెడదపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

## ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం

- అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు
- దీనిపై చట్టం తీసుకుని వచ్చినపుడు ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తే ఎలా?
- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ



పాట్నా(జనంసాక్షి):రాజ్యాంగంలో 130వ అధి కరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజె క్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్జేడీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ గత పాలనను 'లాంతర్ యుగం'గా అభి వర్ణించారు. తద్వారా రాష్ట్రాన్ని అంధకారం, అక్రమం, వెనుకబాటు తనంలోకి నెట్టారని ఆరోపించారు. 30 కంటే ఎక్కువ రోజుల జైలు శిక్షను అనుభవించిన

మిగతా 2లో..

## నిందితుడు పక్కింటి బాలుడే

### వీడిన సహస్ర హత్యకేసు మిస్టరీ

చోరీ కోసం వచ్చినప్పుడు ఇంట్లో బాలిక ఉండటంతో ఘాతుకానికి ఒడిగట్టిన వైనం



హైదరాబాద్(జనంసాక్షి):కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో సంచలనం సృష్టించిన పదేళ్ల బాలిక సహస్ర దారుణ హత్య వెనుక మిస్టరీ వీడింది. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు 5 రోజులు శ్రమించి నిందితుడైన మైనర్ బాలుడిని అరెస్టు చేశారు. దొంగతనానికి వెళ్లిన బాలుడు.. ఈవిషయాన్ని బాలిక ఎవరికైనా


మిగతా 2లో..

## గోదావరి-కావేరి అనుసంధానంపై ఆరో విడత సంప్రదింపులు

### సమావేశానికి హాజరైన తెలంగాణ, ఏపీ అధికారులు

హైదరాబాద్(జనంసాక్షి):గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై జాతీయ నీటి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరో విడత సంప్రదింపుల సమా వేశం ప్రారంభమైంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అతుల్‌జైన్ నేతృత్వంలో జలసౌధలో జరుగుతున్న ఈ భేటీకి ఆంధ్రప్రదేశ్,

మిగతా 2లో..



జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23.08.2025

## సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత

పాఠశాలల్లో బ్లాక్ బోర్డ్స్, చాక్‌పీస్, ప్రాథమిక అవసరాల కోసం ఆయన ఆందోళన చేపట్టారు. ఇది కర్నూలులోని అన్ని పాఠశాలలకు విస్తరించి ఉద్యమంగా మారింది. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ 62రోజుల పాటు చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు.

**సీఎం రేవంత్ సంతాపం**

సీపీఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వామ పక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు.రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప నాయకుడని కొనియాడారు.దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయామని ముఖ్యమంత్రి తన బాధను వ్యక్తం చేశారు.

## కేకు కోయాల్సిన బాలుడు తలకొరివి పెట్టడం తీవ్రంగా కలచి వేసింది

ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు.

## ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం

నేతలు పదవుల్లో కొన సాగే అవకాశం లేకుండా ప్రతిపాదించిన బిల్లుకు మద్దతిచ్చారు. బీహార్ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించి, వారి ఆకాంక్షలు, గౌరవం , అభివృద్ధిని విస్మరిస్తున్న పార్టీలను లక్ష్యంగా చేసుకుని'జైలు నుంచి ప్రభుత్వాన్ని నడుపుతూ ఆదేశాలు ఇవ్వడం ఇకపై కుదరదని స్పష్టం చేశారు.'ఒక ప్రభుత్వ ఉద్యోగి 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే.. డ్రైవర్, గుమస్తా,ఉన్నత ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతాడు. కానీ ఒక ముఖ్యమంత్రి, మంత్రి లేదా ఇతర ప్రజాప్రతినిధులు జైలు నుంచి ఆదేశాలు ఇవ్వొచ్చా. కొంత కాలం క్రితం, పలువురు నేతలు జైల్లో ఉండి ఫైళ్లమీద ఎలా సంతకం చేశారో.. జైలు నుండి ఆదేశాలు ఎలా ఇచ్చారో మనం చూశాం. నాయకులు అలా ఉంటే మనం అవినీతిపై ఎలా పోరాడగలం? అని ప్రశ్నించారు.

# మళ్లీ మొదలైంది

- గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్య షురూ
- భయంతో నగరం నుంచి తరలిపోతున్న ప్రజలు

**గాజానగరం(జనంసాక్షి):** గాజా నగరాన్ని ఆక్రమించుకునేందుకు ఇజ్రాయెల్ బలగాలు వేగంగా ముందుకు కదులుతున్నాయి. హమాస్‌కు గట్టి పట్టున్న గాజాను ఆక్రమించుకునే ప్రణాళిక మొదటి దశలో భాగంగా గురువారం ఇజ్రాయెల్ బలగాలు నగర శివారులోకి ప్రవేశించాయి. సెప్టెంబర్ మొదటి వారం నుంచి మొదలయ్యే క్షేత్రస్థాయి సైనిక చర్యకుగాను ఇజ్రాయెల్ ప్రభుత్వం 60 వేల రిజర్వు బలగాలను రంగంలోకి దించుతోంది. ఇప్పటికే సైనిక చర్యలో పాలుపంచుకుంటున్న మెజారిటీ జవాన్ల స్థానంలో వీరు విధులు నిర్వర్తిస్తారు. అంతేకాకుండా, మరో 20వేల మంది సైనికుల విధులను ప్రభుత్వం పొడిగించనుంది. పది లక్షలకు పైగా జనాభా కలిగిన గాజా నగరంపై గత కొన్ని రోజులుగా బాంబింగ్, ఫిరంగి కాల్పులు కొనసాగుతున్నాయి.దీంతో శివారు ప్రాంతాలైన జెయిటౌన్, సబ్రాల నుంచి వందలాదిగా పాలస్తీనియన్లు నగరంలోని ఇతర ప్రాంతాలకు ప్రాణభయంతో వలసవెళ్తున్నారు. 'బాంబు ల మోత, పేలుళ్లు, ఫిరంగి కాల్పులు, యుద్ధ విమానాల రొద, అంబులెన్సులు సైర న్లు, జనం ఆర్తనాదాలతో మా ప్రాంతం రాత్రంగా ప్రతిధ్వనిస్తూనే ఉంది'అని అహ్మద్ అల్-షాంటి తెలిపారు. బాంబుల శబ్దాలకు మా ఇళ్లు ఊగిపోతున్నాయి. కానీ, మేము ఎక్కడికి వె ళ్లాలి? అని ఆయన ప్రశ్నించారు. 'గత ఒక్క రాత్రి మాత్రమే కాదు. వారం రోజులుగా ఇదే తంతు. గాజాలోని వారెవరికీ కంటిపై కునుకు లేదు. ఫిరంగి కాల్పులు, వైమానిక దాడులు ఆగలే'అని చెప్పారు. సైనిక చర్యను ప్రారంభించేందుకు వీలుగాజెయిటౌన్, జబాలియా ప్రాంతాల్లో బుధవారం నుంచే బలగాలు తమ పనిని ప్రారంభించాయని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు. సైన్యం ముందుగా కొన్ని ప్రాంతాలను తాత్కాలికంగా ముట్టడిస్తుందన్నారు. గాజా నగరంలోని లక్షలాది మందిని ఖాళీ చేసి దక్షిణ గాజాకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ బలగాలు తీవ్ర ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నాయని చెబుతున్నారు.



## జస్టిస్ 'సుదర్శన' చక్రం..

# దేశానికి సముచితం

### ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్‌తో దేశవ్యాప్తంగా చర్చ



- సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై పలుసర్వేల్లో అనేక సానుకూలతలు
- ఈ ఎన్నిక ఓట్ చోరీ వర్సెస్ రాజ్యాంగ పరిరక్షణ
- లౌకిక భారతదేశం, సాంప్రదాయిక భావజాలం మధ్య పోరాటం
- ఇదొక ఆదర్శప్రాయమైన యుద్ధం..
- అరవైశాతంపైగా మద్దతు పలికిన ప్రజల గొంతుకగా 'బీఎస్ఆర్'
- ప్రత్యర్థులను విమర్శించబోనని ప్రకటించిన మొదటివ్యక్తి
- ప్రజల హక్కులు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణగా ఆయనొక అస్త్రం
- స్వేచ్ఛ, సమానత్వంపై సంపూర్ణ అవగాహన కలిగిన నిపుణుడు
- ఇండియా కూటమి నిర్ణయాన్ని స్వాగతిస్తున్న విద్యావంతులు, మేధావులు

**జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి (తెలంగాణ)**

అణగారినవర్గాల సాధికారత, స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడ్డ మహనీయుల్లో ఒకరు జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. పుట్టింది అగ్రకులంలో అయినా పనిచేసింది మాత్రం బడుగుబలహీనవర్గాల సంక్షేమానికే..! యాభై ఏండ్లకుపైగా 'న్యాయం' కోసం ప్రజల తరపున నిలబడిన నిఖార్సైన భారతీయుడు. రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రతకు ప్రతినిత్యం పరితపించిన ప్రజల 'న్యాయ'మూర్తి.. ప్రస్తుతం ఉపరాష్ట్రపతికి నామినేషన్ వేయడం దేశవ్యాప్త చర్చకు దారితీసింది. కూటమిగా ఉన్న విపక్ష పార్టీలన్నీ ఆయన అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయంటేనే 60శాతానికిపైగా ప్రజలందరి మద్దతు లభించినట్టు. ఈ స్ఫూర్తితో దేశానికి మరోసారి ప్రజలందరికీ సమన్యాయం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు సుదర్శన్ రెడ్డి ప్రకటించడం పట్ల ఇండియా కూటమిలో సమరోత్సాహం నెలకొంది. దేశాన్ని కుదిపేస్తున్న ఓట్ చోరీ ఉదంతం ఒకవైపు.. ఉప రాష్ట్రపతి ఎన్నిక మరోవైపు.. వెరసి రాజ్యాంగ వ్యవస్థలను కాపాడే అత్యున్నత పదవి ఉపరాష్ట్రపతిగా న్యాయకోవిదుడైన బి సుదర్శన్ రెడ్డి సమర్థుడని దేశంలోని మేధావులు, విద్యావంతులు భావిస్తున్నారు. విదేశాల్లో మాదిరిగా తమకే గనుక ఓటువేసే హక్కు ఉంటే ఈ ఎన్నికలో 'జస్టిస్'ను ఎన్నుకునేవారిమని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఎవరినీ విమర్శించని ఏకైక వ్యక్తి**

60శాతానికిపైగా ఓటర్ల మద్దతు పొందిన ఇండియా కూటమి తమ అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం పట్ల దేశవ్యాప్తంగా రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. ఇండియా కూటమి సైద్ధాంతిక సమరంగా ఉప రాష్ట్రపతి ఎన్నికను భావిస్తున్నప్పటికీ.. 'బీఎస్ఆర్' మాత్రం తనదైన శైలిలో అన్నిపార్టీల మద్దతు కోరుతున్నారు. రాజ్యాంగంతో సుదీర్ఘమైన ప్రస్థానం ఉన్న ఆయన.. ఐదు దశాబ్దాలకుపైగా సామాజిక సమన్యాయం కోసం కృషిచేశారు. ఈ ఎన్నిక సందర్భంగానూ ఆయన ప్రజాస్వామ్య అత్యున్నత సాంప్రదాయాలను కాపాడే బాధ్యతను భుజానికెత్తుంటానని, అన్నిపార్టీలు మద్దతునివ్వాలని సవినయంగా విన్నవించుకోవడం దేశం పట్ల సుదర్శన్‌రెడ్డి అంకితభావాన్ని తెలియజేస్తోంది. రాజకీయాలతో, పార్టీలతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేకపోయినా దేశ పురోగతిలో భాగస్వామ్యమయ్యారు. ఇప్పుడు కూడా ప్రత్యర్థులను ఎవరినీ విమర్శించబోనని ప్రకటించిన అసలు సిసలైన ఏకైక నాయకుడిగా నిలిచారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల అవగాహన ఉన్నవారినే ఎన్నుకోవాలని ఎంపీలకు విన్నవిస్తున్నారు.

**నాడూ.. నేడు.. న్యాయనిర్ణేతే..**

సుదర్శన్ రెడ్డి బలహీనవర్గాల గొంతుక అని చెప్పడంలో సందేహం లేదు. మానవహక్కుల పరిరక్షణకు పెద్దపీట వేసిన ఆయన.. దేశంలోని ఎన్నో కీలక తీర్పులను వెలువరించారు. రిటైర్మెంట్ అయినప్పటికీ దేశ, రాష్ట్ర పురోగతికి నిత్యం ప్రణాళికబద్ధంగా పనిచేశారు. రాష్ట్రంలో కులగణన తర్వాత ఏర్పాటుచేసిన స్వతంత్ర నిపుణుల కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఆయన సూచనల మేరకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కులగణన సర్వేలో ఆయన నేతృత్వంలోని స్వతంత్ర నిపుణుల బృందం పనితీరు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం విశేషం. అందుకే రాజ్యాంగపు విలువలు పరిరక్షించాలన్నా.. ప్రజాస్వామ్యం అపహాస్యం కాకుండా ఉండాలన్నా సుదర్శన్‌రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలనే ఆకాంక్ష ప్రగాఢంగా వినిపిస్తోంది.

> **ఇది రాజకీయపరమైన పదవి కాదు**
> **- జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి**
> ఉప రాష్ట్రపతి పదవి రాజకీయాలకు అతీతమైనది. గౌరవప్రదమైన రాజ్యాంగ పదవి. దేశంలోని సగానికిపైగా ఓటర్లు మద్దతు తెలిపిన ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఉత్తరం, దక్షిణం అనే తేడా లేనేలేదు. పార్టీల మధ్య పోరు కానేకాదు. భారత రాజకీయ వ్యవస్థలో మార్పు ఆశిస్తున్నాను కాబట్టే అన్నిపార్టీల ఎంపీల మద్దతు కోరుతున్నా. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తే దేశానికి ప్రయోజనం. రాజ్యసభను నిష్పక్షపాతంగా నడపడం కోసం ఎంపీలు సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నా.

## తెలంగాణ వైద్యశాఖలో ఖాళీల భర్తీకి పచ్చజెండా

విధాన పరిషత్ లోని ఆస్పత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్ల సంఖ్య పెరగనుంది. తద్వారా జిల్లా, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్యసేవలు మరింత మెరుగు కానున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ కానున్నాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశాఖలో ఇప్పటికే దాదాపు 8 వేల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరో 7వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. వేరేగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

### బిజెపి అంటే ఎందుకంత భయం: బండి

హైదరాబాద్,ఆగస్ట్22(జనంసాక్షి): భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.

## గోదావరి-కావేరి అనుసంధానంపై ఆరో విడత సంప్రదింపులు

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు.మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. గోదావరి జలాల్లో ఛత్తీస్‌గఢ్‌కు కేటాయించిన 145 టీఎంసీల నీటిని కావేరికి అనుసంధానించాలన్నది ప్రతిపాదన.. ఇందుకోసం ఇచ్చంపల్లి వద్ద ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి గోదావరి నీటిని కావేరికి మళ్లించాలని భావిస్తున్నారు. దీనికోసం అన్ని భాగస్వామ్య రాష్ట్రాలతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రక్రియ గత కొంత కాలంగా కొనసాగుతోంది. ఇందులోభాగంగానే ఇవాళ ఆరోవిడత సంప్రదింపులు జరుగుతున్నాయి.

## నిందితుడు పక్కింటి బాలుడే

చెబుతుందేమోనన్న భయంతోనే దారుణానికి ఒడిగట్టినట్టు ప్రాథమికంగా నిర్ధరించినట్టు సమాచారం. దొంగతనం చేసేందుకు వచ్చిన బాలుడు డబ్బులు తీసుకొని వెళ్తుండగా.. బాలిక చూడటం గమనించి విషయం బయటకు తెలుస్తుందని భయపడి ఉంటాడని భావిస్తున్నారు. అందుకే కత్తితో అత్యంత దారుణంగా బాలికను హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, తన వెంట తెచ్చుకున్న కత్తితో చంపేశాడా? లేక ఘటన జరిగిన ఇంట్లోని కత్తినే ఉపయోగించాడా?అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. హత్య జరిగిన ప్రాంతానికి సమీపంలో ఉన్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడని పోలీసులు నిర్ధరించారు. హత్య జరిగిన రోజు నుంచి అనుమానం రావడంతో స్కూల్‌కి వెళ్లిన బాలుడిని విచారించి ఈరోజు సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల జరిగిన సహస్ర పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆమెకు కేకు తినిపించాడు. కేకు తినిపించిన చేతులతోనే బాలిక ప్రాణాలు తీయడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. దొంగతనం చేసే ముందు చోరీ ఎలా చేయాలి?ఎలా బయటకు వెళ్లాలనే విషయాలను బాలుడు రాసుకున్నట్టుగా అనుమానిస్తున్న ఓ పేపర్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు వాస్తవాలు నిగ్గు తేల్చే పనిలో పడ్డారు. హత్య జరిగిన ఇంట్లో మరోసారి క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి పర్యవేక్షణలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్నారు. త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించనున్నట్టు కూకట్ పల్లి పోలీసులు తెలిపారు.

**బాలిక ఒంటి మీద 20 కత్తి గాట్లు..**

బాలిక శరీరంపై 20వరకు కత్తి గాయాలున్నాయి. మెడపైనే 10 ఉన్నాయి. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం..హత్య సోమవారం ఉదయం 9.30-10.30 గంటల మధ్య జరిగినట్లు సమాచారం. ఆ సమయంలోనే బాలిక కేకలు వినిపించినట్లు పక్క భవనంలో నివసించేవారు పోలీసులకు సమాచారమిచ్చారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. జాగిలం ఘటనా స్థలం నుంచి నేరుగా కిందికి వెళ్లింది. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలు సేకరించి.. గత ఐదు రోజులుగా అన్ని కోణాల్లో సమాచారం సేకరించిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

## రెచ్చిపోయిన రష్యా

**కీవ్(జనంసాక్షి):**

రష్యా మరోసారి భీకర గగనతల దాడులతో ఉక్రెయిన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. బుధవారం రాత్రి ఏకంగా 574 డ్రోన్లు, మరో 40 వరకు బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది.మూడేళ్ల యుద్ధాన్ని ముగించేందుకు దౌత్య పరమైన ప్రయత్నాలు ఊపందుకున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా రష్యా చేపట్టిన ఈ దాడుల్లో ఎక్కువగా జనావాసాలకు నష్టం జరిగిందని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. ఈ ఏడాదిలో రష్యా జరిపిన మూడో అతిపెద్ద డ్రోన్ దాడి, 8వ క్షిపణి దాడి ఇదని వివరించింది.ఈ దాడుల్లో కనీసం ఒకరు చనిపోగా 15 మంది గాయపడ్డారంది.

# ఎస్ఐఆర్ ఓటరు ఫ్రెండ్లీగా ఉండాలి



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) వివాదంపై సుప్రీం కోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. "డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం" అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ప్రశ్నించారు.మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. బిహార్ లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టు లో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి.

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(జనంసాక్షి):** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# అసమర్థ పాలనతో అనేక సమస్యలు

### కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు
### ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా చేశాం: కేటీఆర్

హైదరాబాద్,ఆగస్ట్22(జనంసాక్షి): మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు-డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు.

## ఐదేళ్ల తర్వాత తెరుచుకొన్న భారత్-చైనా బోర్డర్ ట్రేడ్ పాయింట్స్..!

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్-చైనాల మధ్య దాదాపు ఐదేళ్ల తర్వాత మూడు సరిహద్దు వాణిజ్య కేంద్రాల మార్గాలు తెరుచుకొన్నాయి. ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు, టిబెట్ ప్రాంతంలో ఆర్థిక వ్యవస్థలకు ఇవి అత్యంత కీలకమైనవి.ఇరుదేశాలు ఈ పాస్‌లు తెరుచుకొన్న విషయాన్ని అధికారికంగా ప్రకటించాయి. ఇటీవల ఇరుదేశాల విదేశాంగ మంత్రులు వాంగ్‌యీ, జైశంకర్ న్యూదిల్లీలో భేటీ సందర్భంగా ఈనిర్ణయం తీసుకొన్నారు.తాజాగా తెరుచుకొన్న మార్గాల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని ది షిప్కిలా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేక్ పాస్, సిక్కింలోని నాథులా పాస్ ఉన్నాయి. 2020లో కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వీటిని మూసివేశారు. ఆ తర్వాత ట్రేడర్లు డిమాండ్ చేస్తున్నా.. సరిహద్దు ఘర్షణలు, దీర్ఘకాలికంగా ఉన్న సైనిక ఉద్రిక్తతలతో అవి మళ్లీ తెరుచుకోలేదు. ఈ ట్రేడ్ పోస్టులు ఇరువైపులా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు వాడుకొనేవారు. ఈ మార్గాలు చైనా వైపు షిగాట్సె, లాసా, న్యింగ్చిలను చేరతాయి. వాస్తవానికి ఈ మార్గాల్లో వాణిజ్యం మే-నవంబర్ మధ్యలోనే జరుగుతుంది. వాస్తవానికి ద్వైపాక్షిక వాణిజ్యానికి భిన్నంగా.. ఈ మార్గాల్లో జరిగే వ్యాపారంలో భారత్ ఎక్కువ ఎగుమతులతో లబ్ధి పొందింది.

# చేనేత రంగంపై జీఎస్‌టీ ఎత్తివేయాలి

- వారసత్వ చేనేత సంస్కృతిని కాపాడాలి
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసిన జీ. చిన్నారెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : చేనేత రంగంపై గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జీఎస్‌టీ) ఎత్తివేయాలని, వారసత్వ చేనేత సంస్కృతిని కాపాడాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుక్రవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అధిక సంఖ్యలో చేనేత రంగంలోనే ఉపాధి పొందుతున్నారని చిన్నారెడ్డి గారు ఆ లేఖలో పేర్కొన్నారు. చేనేత రంగంపై గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జీఎస్‌టీ) విధించడం వల్ల చేనేతపై ఆధారపడిన కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చిన్నారెడ్డి వివరించారు. చేనేత రంగంపై జీఎస్‌టీని మినహాయింపు ఇవ్వాలని, వారసత్వ చేనేత సంస్కృతిని కాపాడాలని, గ్రామీణ చేనేత చేతివృత్తుల కుటుంబాలను ఆదుకోవాలని చిన్నారెడ్డి ఆ లేఖలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కోరారు. ఈ మేరకు సెంటర్ ఫర్ మానిటరింగ్ రూరల్ ఇండియన్ ఎకానమీ అధ్యక్షులు జై ప్రకాష్ రాపోలు తనను కోరుతూ రాసిన లేఖను జత చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. రానున్న జీఎస్‌టీ సమావేశంలో చేనేత రంగానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయమే లక్ష్యం

- జూబ్లీహిల్స్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రి తుమ్మల సమీక్ష
- కార్యకర్తలందరిని కలుపుకుంటూ పనిచేయాలి : మంత్రి తుమ్మల
- ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజలందరికి తెలియజేయాలి



హైదరాబాద్ (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు సాధించడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉపఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై బూత్ లెవల్ కమిటీ సభ్యులతో మంత్రిగారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగ రాఘవ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ప్రొ. రియాజ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై రాష్ట్రం మొత్తం దృష్టి సారించినందున ప్రతి కార్యకర్త గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త, పాత అనే తేడాలు లేకుండా కార్యకర్తలందరిని కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తెలియజేయడం చాలా అవసరమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పేదల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని మంత్రి తుమ్మల వివరించారు. విద్య, వైద్యం, గృహనిర్మాణం, రైతు సంక్షేమం, మహిళా అభివృద్ధి, మైనారిటీలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ఈ పథకాల ఫలితాలను ఇంటింటికి తీసుకెళ్లి ఓటర్లను చైతన్యపరచాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల జాబితాను సిద్ధం చేసి ప్రతి బూత్ స్థాయిలో ప్రజలకు చూపించాలని మంత్రిగారు అన్నారు. ఇప్పటి వరకు ప్రతి డివిజన్‌లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సేకరించి, రాబోయే పీఏసీ సమావేశం కోసం సమగ్ర నివేదిక రూపొందించాలని ఆయన అధికారులను, నేతలను ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ గెలుపే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని మంత్రి తుమ్మల గారు అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను విని, వెంటనే పరిష్కరించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. "ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఉపఎన్నికలో గెలుపు సాధించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి కొత్త దిశ చూపించాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# సూర్యాపేటలో సుపారీ గ్యాంగ్ కలకలం

### మర్డర్ నుంచి తప్పించుకున్న ముగ్గురు

సూర్యాపేట, ఆగస్ట్22 (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరోసారి సుపారీ మర్డర్ యత్నం బయటపడడంతో స్థానికంగా కలకలం చెలరేగింది. సమాచారం ప్రకారం, ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిని లక్ష్యంగా చేసుకుని ఒక సుపారీ గ్యాంగ్ కారులో వెంబడించింది. అప్రమత్తమైన వారు వెంటనే బైక్ దిగి సమీపంలోని వైన్స్‌లోకి పరుగెత్తడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వైన్స్‌లో ఉన్న స్థానికులు గ్యాంగ్‌పై దాడికి దిగగా, పరిస్థితి చేజారిపోతుందనుకున్న వారు తాము వచ్చిన కారులో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సంఘటనతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇక, ఇదే ప్రాంతంలో రెండు నెలల క్రితం కూడా ఇలాంటి సుపారీ మర్డర్ యత్నం జరిగినట్లు- స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పటి నుంచి పెద్దగా శాంతించని ఈ పరిణామాలు మళ్లీ చోటు-చేసుకోవడంతో ఇక్కడ సుపారీ గ్యాంగ్‌ల దాడులు పెరుగుతున్నాయా?‘ అనే సందేహం కలుగుతోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం వల్ల సూర్యాపేటలో భయాందోళనలు మరింత పెరిగాయి.

# కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ

- కేసీఆర్‌తో పార్టీ నేతల భేటీ..

గజ్వేల్(జనంసాక్షి): కాళేశ్వరం ఆనకట్టల్లో లోపాలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై విచారణను హైకోర్టు ఐదు వారాలకు వాయిదా వేసింది. దీంతో తదుపరి ఏం చేయాలన్న విషయమై కేసీఆర్ దృష్టి సారించారు. హైకోర్టులో విచారణ ముగిసిన అనంతరం హరీశ్‌రావు ఎర్రవెల్లి వెళ్లారు. కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, వినోద్ కుమార్, దామోదర్ రావు తదితరులతో పార్టీ అధినేత సమావేశమయ్యారు.

# మా అమ్మ చావుకు జైలు అధికారులే కారణం!

- పెండ్లి సుచరిత కూతురు సుసిక్షిత ఆరోపణ



నర్సంపేట ఆగస్టు 22 (జనం సాక్షి) : మా అమ్మ చావు కి కారణం జైలు అధికారులే అని పెండ్లి సుచరిత కూతురు సుసిక్షిత గురువారం ఆరోపించారు. చావు కి కారణం అయిన జైలు అధికారిని పై హత్య కేసు నమోదు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ నెల 12 వ తేదీన సుబేదారి పోలీస్ లు కస్టడీకి తీసుకెళ్లి వ్యభిచారం నేరం కేసులో 13 వ తేదీన నర్సంపేట మహిళా సబ్ జైలు కి తరలించారన్నారు. జైలు అధికారులే 7 రోజులు చిత్ర హింసలకు గురి చేశారని , తద్వారా మా అమ్మ మరణించిందని,పలువురు మహిళా ఖైదీ ల ద్వారా తనకు తెలిసిందని సుసిక్షిత వినతి పత్రం లో పేర్కొన్నారు. మా అమ్మది హత్య గా భావిస్తున్నానని , మా అమ్మ హత్య కు కారణమైన జైలు అధికారుల పై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీలో చర్చించాకే ఘోష్ నివేదికపై చర్యలు

డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడిరది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే విరీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# సీఎం ప్రజావాణిలో 324 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్



హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 324 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 74, రెవెన్యూ శాఖకు సంబంధించి 57, హెూం శాఖకు 26, ఇందిరమ్మ ఇండ్ల కోసం 102 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 65 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# మణిద్వీప వర్ణన పూజలో పాల్గొన్న ఉప్పల





హైదరాబాద్ (జనంసాక్షి) : శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ అయిత హైమ , శ్రీ శైవ క్షేత్ర పీఠం తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కోటేశ్వర రావు ఆధ్వర్యంలో జీఎంఆం సార్తా కన్వెన్షన్ మన్నేగూడ లో జరిగిన మణిద్వీప వర్ణన పూజ, శివ సహస్రనామ పారాయణం, ధర్మ శిరోమణి అవార్డ్స్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని ఆయన అన్నారు. మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఓం శ్రీమాత్రే నమః మహిళ సంఘం అధ్యక్షురాలు లెంకలపల్లి మంజుల ,రాజు ఆధ్వర్యంలో హర హర క్షేత్రం సాగర్ రింగ్ రోడ్ ఎల్బీనగర్ వద్ద జరిగిన సామూహిక కోటి కుబేర కుంకుమార్చన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైమ , కోటి, చింతల రజినీకాంత్, లోకేష్, పరమేశ్, మంజుల, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-163 లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయండి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



న్యూఢిల్లీ (జనంసాక్షి) : కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీని ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి-వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్-భూపాలపట్నం రోడ్)లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగాం నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా. కావ్య తెలిపారు.

# యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి



సిద్దిపేట, ఆగస్ట్22 (జనంసాక్షి) : ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# 'పనుల జాతర'తో అభివృద్ధికి శ్రీకారం

- మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి, ఆగష్టు 22(జనం సాక్షి) : పనుల జాతర - 2025' కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం, వీర్లగడ్డ తండాలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్పెషల్ ఆఫీసర్లకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పనుల జాతర కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 46 పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీలు, రోడ్ల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు. భవిష్యత్తులో గ్రామాల్లోని అన్ని ప్రజా సమస్యలు పూర్తిగా తొలగిపోయేలా ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరై ప్రారంభం కాని పనులకు శంకుస్థాపనలు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో వైద్య, వ్యవసాయపరంగా ప్రజలకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

### గౌరవెల్లి ప్రాజెక్ట్ రైతులకు జీవనాడి....

ఈ ప్రాంత ప్రజలకు గౌరవెల్లి ప్రాజెక్ట్ గుండెకాయ లాంటిదని మంత్రి ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతోందని, త్వరలో కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. కాలువల ద్వారా వ్యవసాయానికి నీరు అందించడమే కాకుండా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హనుమకొండ జిల్లాలో భూసేకరణ కోసం రూ. 25 కోట్లు కేటాయించామని, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు కూడా నిధులు కేటాయిస్తామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టను ప్రారంభించారని, ఇప్పుడు తాను నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నానని చెప్పారు. ఎన్‌జీటీ కేసు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ. 10 కోట్లు చెల్లించిందని, భూసేకరణపై రెవెన్యూ వ్యవస్థ మొత్తం పనిచేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీళ్లు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవాదుల ద్వారా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్లు అందిస్తున్నామని వివరించారు. విత్తనాలు, విద్యుత్ సరఫరా తమ బాధ్యత అని మంత్రి తెలిపారు. అయితే, ఎరువులు కేంద్రం చేతిలో ఉన్నాయని, వాటిని సరఫరా చేయాల్సిన బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. రైతులను రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

# "మసకబారుతున్న ఎన్నికల కమిషన్ ప్రతిష్ట"

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక స్థానాన్ని ఆక్రమించినప్పటికీ, ఇటీవలి కాలంలో దాని విశ్వసనీయతపై పెరుగుతున్న సందేహాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఎన్నికలలో ఓటర్ల జాబితాలలో లోపాలు, దొంగ ఓట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఈవీఎమ్)పై అనుమానాలు వంటి సమస్యలు పదేపదే ఎదురవుతున్నాయి. అయితే, ప్రస్తుతం బిహార్ రాష్ట్రంలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఈ సంస్థను మరింత వివాదాస్పదంగా మార్చింది, ఇది కేవలం లోపాల సరిదిద్దడం కాకుండా, పక్షపాతపూరిత చర్యగా కనిపిస్తోంది. ఈ ప్రక్రియలో దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించడం, ముఖ్యంగా మహిళలు మరియు మైనారిటీలపై ప్రభావం చూపడం, ఎన్నికల సంఘం స్వతంత్రతను ప్రశ్నార్థకం చేస్తున్నది.

ఎన్నికల సంఘం గతంలోనూ వివాదాల్లో చిక్కుకున్నప్పటికీ, ఇప్పుడు బిహార్ ఘటన దాని విశ్వసనీయతను మరింత దెబ్బతీస్తున్నది. సాధారణంగా ఓటర్ల జాబితాలు ప్రతి ఏటా జనవరిలో సవరించబడతాయి, అయితే అర్హులైనవారు ఎన్నికల రోజు తమ ఓటు హక్కు కోల్పోవడం సర్వసాధారణం. ఉదాహరణకు, పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్ కార్డులు చూపించినా పేర్లు లేకపోవడం వంటి సంఘటనలు మీడియాలో తరచూ కనిపిస్తాయి. ఇక ఎన్నికల రోజు మద్యం, ధనం పంపిణీ వంటి అక్రమాలు జరుగుతున్నప్పటికీ, ఎన్నికల సంఘం నిశ్శబ్దంగా ఉండటం విమర్శలకు దారితీస్తున్నది. ఈవీఎమ్‌లపై ఆరోపణలు కూడా తీవ్రంగా ఉన్నాయిబీ ఇటీవల ఒక ఎంపీ బహిరంగంగా "ఓటు ఎవరికి వేసినా నాకే వస్తుంది" అని చెప్పడం, సుప్రీం కోర్టు ఒక కేసులో ఓట్లు తిరిగి లెక్కించి ఓడిపోయిన అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటించడం వంటివి ఈ అనుమానాలను బలపరుస్తున్నాయి. అదనంగా, పోలింగ్ తర్వాత వివరాలు ఆలస్యం చేయడం, పోలైన ఓట్లకంటే అధిక సంఖ్యలో ఓట్లు చేరడం వంటి లోపాలు ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సవాలు చేస్తున్నాయి. బిహార్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత ఆందోళనకరం. 2025 జూన్ 24న ప్రారంభమైన ఈ ప్రక్రియలో, 22 సంవత్సరాల




క్రితం 2003 జాబితాను ఆధారంగా తీసుకుని, తర్వాత చేరిన ఓటర్లను అనర్హులుగా పరిగణించడం వివాదాస్పదం. ఫలితంగా, 7.24 కోటి ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా విడుదలైంది. ఇది జనవరి 2025 జాబితా కంటే 56 లక్షలు తక్కువ. గణాంకాల ప్రకారం, మహిళలు (ముఖ్యంగా 40 ఏళ్లలోపు వారు) మరియు ముస్లిం మెజారిటీ జిల్లాల్లో ఎక్కువ తొలగింపులు జరిగాయి. ఇది మైగ్రేషన్ కారణంగా ఉండవచ్చని ఎన్నికల సంఘం చెబుతున్నప్పటికీ, విమర్శకులు ఇది పేదలు, మైనారిటీలను లక్ష్యంగా చేసిన చర్యగా చూస్తున్నారు.

బిహార్ వంటి వెనుకబడిన రాష్ట్రంలో పత్రాలు సేకరించడం కష్టం. ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే వారికి, ఇది వారి ఓటు హక్కును కోల్పోయేలా చేస్తుంది. ముసాయిదా జాబితాలో లోపాలు కూడా స్పష్టం: మరణించినట్లు తొలగించిన కొందరు జీవించి ఉన్నారు, ఇంటి నంబర్లు తప్పుగా '7' లేదా జీరోగా నమోదు, తల్లిదండ్రుల పేర్లు లేకపోవడం వంటివి ఎన్నికల సంఘం నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇటీవలి తీర్పులు ఈ ప్రక్రియలోని లోపాలను ఎత్తిచూపాయి. తొలగించిన ఓటర్ల పేర్లు, కారణాలు ప్రకటించాలని, ఆధార్‌ను గుర్తింపు పత్రంగా అంగీకరించాలని ఆదేశించింది, ఇది ఓటర్లకు తమ హక్కు తెలుసుకునే అవకాశం ఇస్తుంది. అయితే, ఎన్నికల సంఘం మొదట్లో కారణాలు చెప్పాల్సిన అవసరం లేదని వాదించడం, సీసీటీవీ ఫుటేజ్ ఇవ్వడం మహిళల ప్రైవసీకి భంగమని చెప్పడం వంటివి దాని పారదర్శకత లోపాన్ని బట్టబయలు చేస్తున్నాయి. అదనంగా, ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్వర్ అమిత్ షా సన్నిహితుడిగా ఉండటం, ఇది పక్షపాతపూరిత నిర్ణయాలకు దారితీయవచ్చని విమర్శలు వస్తున్నాయి. వివిధ మీడియా నివేదికలు ఈ ఆరోపణలను బలపరుస్తున్నాయిబీ ఉదాహరణకు, ఆపోజిషన్ నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలు ఈ ప్రక్రియను "వోటు దొంగతనం"గా వర్ణిస్తున్నాయి.

ఈ సమస్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరగాలంటే, ఓటర్ల జాబితాలు నిష్పక్షపాతంగా ఉండాలి. బిహార్‌లో ఓటర్ల సంఖ్య తగ్గడం, ముస్లిం-ఆధిక్య జిల్లాల్లో ఎక్కువ తొలగింపులు ఇది రాజకీయ లక్ష్యాలకు ఉపయోగపడుతుందనే అనుమానాన్ని కలిగిస్తున్నాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వంటి సంస్థలు ఈ ప్రక్రియలో పారదర్శకత లోపాన్ని సుప్రీం కోర్టులో సవాలు చేస్తున్నాయి. ఇది ఎన్నికల సంఘం బాధ్యతను గుర్తుచేస్తుంది.

ఇటువంటి చర్యలు కొనసాగితే, పౌరుల ఓటు హక్కు దెబ్బతిని, ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కాపాడుకోవాలంటే, ఇటువంటి వివాదాలకు దూరంగా ఉండి, పారదర్శకతను పెంచాలి. లేకుంటే, ఇది కేవలం అపఖ్యాతిపాలు కావటమే కాకుండా, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# మీడియా స్వేచ్ఛ పై మరోసారి దేశద్రోహం కేసు

భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కు. కానీ, ఇటీవలి కాలంలో పరిణామాలు దాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. అస్సాం ప్రభుత్వం, ముఖ్యంగా హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం, "ది వైర్" వార్తా సంస్థ సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్, బృందం మీద దేశద్రోహం చట్టం (భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 152) కింద రెండోసారి ఎఫ్ఐఆర్ ను నమోదు చేయడం ప్రజాస్వామ్య లో పత్రికా స్వేచ్ఛను అణచివేత కు స్పష్టమైన ఉదాహరణ. ఇది కేవలం ఒక మీడియా సంస్థపై దాడి మాత్రమే కాదు, మొత్తం మీడియా రంగానికి హెచ్చరిక. ఈ చర్యలు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నాయని దేశంలోని దాదాపు అన్ని ప్రముఖ పత్రికలు విమర్శించాయి.అలాగే ఇది భారతదేశంలో పెరుగుతున్న అసమ్మతి అణచివేత కు దర్పణం.

విషయం మూలాలకు వెళ్తే, "ది వైర్"లో ప్రచురితమైన వ్యాసాలు ఇండోనేషియాలోని భారత రాయబార కార్యాలయ అధికారి వ్యాఖ్యలపై ఆధారపడి ఆపరేషన్ సిందూర్ గురించి విశ్లేషణలు చేశాయి. ఇందులో భారత సైనిక వ్యూహాలు, యుద్ధ విమానాల నష్టాలు ప్రస్తావించబడ్డాయి. అస్సాం పోలీసులు దీన్ని దేశ సార్వభౌమత్వం, ఐక్యతకు భంగం కలిగించేదిగా భావించి కేసు పెట్టారు. కానీ ఇది నిజమా? 1962లోని కేదార్నాథ్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. " ప్రభుత్వాన్ని విమర్శించటం దేశద్రోహం కాదు. ఆ విమర్శ హింసను రెచ్చగొట్టినప్పుడు మాత్రమే నేరం అవుతుంది." ఇక్కడ "ది వైర్" వ్యాసాలు విశ్లేషణాత్మకమే కానీ, హింసకు పిలుపినివ్వలేదు. అయినా, సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఎటువంటి ప్రతికూల చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఐనప్పటికీ, అస్సాం ప్రభుత్వం మరో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవటమే కాక, న్యాయవ్యవస్థను తీర్పును ధిక్కరించడమే అవుతుంది.

ఈ సంఘటన ఒంటరిది కాదు. రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్.) 2024 వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం, భారత దేశం 180 దేశాల్లో 159వ స్థానంలో ఉంది. 2020 నుండి 2025 వరకు, జర్నలిస్టులపై దేశద్రోహం కేసులు 150 శాతం వరకు పెరిగాయని కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) గణాంకాలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ సంఖ్య ఎక్కువ ఉంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో 70 శాతం కేసులు నమోదు అయ్యాయి. ఇది రాజకీయ ప్రతీకారానికి చట్టాన్ని ఆయుధంగా మార్చడాన్ని సూచిస్తుంది.

కొత్త "భారతీయ న్యాయ సంహిత (2023)"లో సెక్షన్ 152 పాత ఐపీసీ 124ఏ ను "దేశద్రోహం"గా మార్చి, మరింత విస్తృతం చేసింది. ఇందులో "తెలిసి" అనే పదం ఉండటం వల్ల ఉద్దేశం లేకున్నా కేసు పెట్టవచ్చు. ఇది విమర్శలను కూడా దేశానికి వ్యతిరేకంగా చూపేందుకు అవకాశం ఇస్తుంది. 2022లో సుప్రీంకోర్టు ఈ చట్టాన్ని సస్పెండ్ చేసినా, కొత్త రూపంలో తిరిగి తీసుకొచ్చారు. ఇది వలసవాదపు అవశేషమని విమర్శకులు అంటున్నారు. అస్సాం కేసులో ఎఫ్ఐఆర్ కాపీలు అందజేయకపోవడం, రహస్యంగా ఉంచడం భారతీయ నాగరిక సురక్ష సంహితను ఉల్లంఘించడమే అవుతుంది. ఇది పోలీసు రాజ్యానికి దారి తీస్తుంది. ఎందుకంటే విమర్శలు దేశ ఐక్యతకు ముప్పుగా చూపే అవకాశం పెరుగుతుంది.

ప్రముఖ పత్రికలు ఈ చర్యలను తీవ్రంగా ఖండించాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దీన్ని "బల ప్రయోగం"గా చూసింది, టెలిగ్రాఫ్ "మీడియా గొంతు నులిమే" ప్రయత్నంగా వర్ణించింది. ఎకనమిక్ టైమ్స్ 1735 నాటి అలెగ్జాండర్ పోప్ కవితను ఉదహరిస్తూ, చిన్న పొరపాట్లకు అతిశయోక్తి చర్యలు తీసుకోవడాన్ని విమర్శించింది. హిందూ పత్రిక దీన్ని "భగ్నమవుతున్న పత్రిక స్వేచ్ఛ"గా అభివర్ణించి, సెక్షన్ 152ను రాజ్యాంగ వ్యతిరేకమని పిలుపిచ్చింది. ఈ సంపాదకీయాలు ఒకే విషయాన్ని ఎత్తి చూపాయి..." దేశద్రోహం చట్టం అసమ్మతి స్వరాలను అణచివేసే సాధనంగా మారుతోంది". 2024లో భారత్‌లో 12 మంది జర్నలిస్టుల హత్యలు జరిగాయి. 200 మందికి పైగా అరెస్టులు చేశారని (సీపీజే) డేటా చూపిస్తుంది. ఇది 2014 నుండి 300 శాతం పెరుగుదలగా అంచనా వేశారు. అస్సాం వంటి రాష్ట్రాల్లో ఇది రాజకీయ అజెండాకు సంబంధించినది. ఎందుకంటే "ది వైర్" వంటి స్వతంత్ర మీడియా ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తుంది కనుక.ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం అవసరం. సెక్షన్ 152ను రద్దు చేయాలి. లేదంటే పత్రికా స్వేచ్ఛ పూర్తిగా కుంగిపోతుంది. ప్రజాస్వామ్యంలో అసమ్మతి ఆక్సిజన్‌లాంటిది. దాన్ని అరెస్టులతో అణచివేస్తే, సమాజమే ఉక్కిరిబిక్కిరవుతుంది. అస్సాం చర్యలు మన రాజ్యాంగ విలువలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇప్పుడు చర్య తీసుకోకపోతే, రేపు మరిన్ని గొంతులు మూగపోతాయి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్ 9849328496.

# తెలంగాణలో మరో ప్రాంతీయతర దోపిడీకి వ్యతిరేక ఉద్యమం!






తెలంగాణ రాష్ట్రంలో మరొక ప్రాంతీయతర దోపిడి వ్యతిరేక ఉద్యమం ఆగస్టు 22న ప్రారంభమయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న మార్వాడిని గో బ్యాక్ అంటూ రాష్ట్ర బంద్కు పిలుపు ఇచ్చినారు. తెలంగాణలో 1969 లో ప్రారంభమైన ఆంధ్ర గో బ్యాక్ ఉద్యమాన్ని తలపించే విధంగా మరొక ప్రజా ఉద్యమం తెలంగాణలో రాబోతుందని చెప్పకనే చెబుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు చేస్తున్న కల్తీ వ్యాపారం ఇక్కడి ప్రజల పట్ల అనుసరిస్తున్న విధానం ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా కల్తీ వ్యాపారాన్ని కొనసాగిస్తూ తెలంగాణ వ్యాపార వ్యవస్థలపై తీవ్ర ప్రభావాన్ని చూపే విధంగా మార్వాడీలు పనిచేస్తున్నారని వీరందరిని తెలంగాణ నుండి వెళ్ళగొట్టడానికి ప్రజా ఉద్యమం ముందుకు వచ్చింది. ఏ ఉద్యమమైన ప్రారంభానికి మూలం విద్యార్థులే అన్నట్లుగా మార్వాడి ఉద్యమానికి శ్రీకారం చుట్టింది కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి జేఏసీ చేపట్టిన ఉద్యమం తెలంగాణలో ప్రజలు మరొక ఉద్యమాన్ని భుజాన వేసుకునే పరిస్థితులు ఉన్నాయి.

ఉత్తరాది రాష్ట్రాల నుండి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఎక్కువ శాతం స్థిరపడిన మార్వాడీలు చిన్న చిన్న చాయ్ దుకాణాలు పెట్టుకొని నేడు పెద్దపెద్ద ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తూ స్థానిక వ్యాపారస్తులపై ప్రభావం చూపే విధంగా జీరో మాల్ అమ్ముతూ కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి పన్నుల రూపాన చెల్లించకుండా కొడుతున్నారని ప్రజలు అంటున్నారు. మార్వాడి ప్రధానమైన వ్యాపారం చిన్న చిన్న మిఠాయి కొట్టు, చాట్, పానీ పూరి వంటి వ్యాపారాలను కొనసాగిస్తూ పానీపూరీలో కలిపే రసాయనాలు చాలా వరకు ప్రమాదకరంగా ఉంటాయని. అపరిశుభ్రమైన నీళ్లను పానీ పూరి కోసం వాడుతున్నారని, దీనివల్ల తెలంగాణ ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారని ప్రధానమైన ఆరోపణతో తెలంగాణ ప్రజలు మరొక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. మార్వాడీలు సుమారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల వరకు ఉండవచ్చని ప్రాథమిక అంచనా. ప్రభుత్వం వద్ద ఖచ్చితమైన లెక్క లేకపోయినప్పటికీ మార్వాడీల ఆధిపత్యం రోజురోజుకు పెరిగిపోతుందని దీనిని కట్టడి చేయడానికి తెలంగాణ జేఏసీ ముందుకు వచ్చింది. వ్యాపారాలతో పాటు ఇక్కడ రాజకీయ జోక్యం కూడా కలిగించుకొని స్థానిక రాజకీయాలలో పాల్గొంటూ అలజడులు సృష్టిస్తున్నారని, ప్రాంతీయతరుల ఆధిపత్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏనాడూ అంగీకరించారు. అనేదానికి ఇది ఒక ప్రధానమైన నిదర్శనం అని చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమం సుమారు 60 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం ఆంధ్ర వలస పాలకులు, వారి వ్యాపారాలు, వారి ఉద్యోగస్తులు తెలంగాణ ప్రజలపై ఎలాంటి ఆధిపత్యాన్ని చలాయించారు మనం చూసినాము. 2021లో ప్రారంభమైన నీళ్లు నిధులు నియామకాలు పేరుతో మలిదశ ఉద్యమం తెలంగాణ ఉద్యమం తీవ్ర రూపంగా దాల్చి సుమారు 1200 మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేయగా 2014లో తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని చెప్పాలి. తెలంగాణ ప్రజలు ఆపద వస్తే కడుపులో పెట్టుకొని సాగుతారు. కడుపులో పెట్టి సాధనా వ్యక్తులకే మోసం చేస్తే తల తెగిన గాని వారి మోసాన్ని సహించరు. ఇది జగమెరిగిన సత్యం. నీతి నిజాయితీకి తెలంగాణ ప్రజలు కొంతవరకు ఇతర రాష్ట్రాల వ్యాపారస్తుల కంటే మెరుగ్గానే ఉంటారు. తెలంగాణ ప్రజల వ్యాపార రంగాన్ని దెబ్బతీసే విధంగా మార్వాడీల వ్యవహార శైలి ఉంది. హైదరాబాదులో ప్రారంభమైన మార్వాడీల వ్యాపారం నేడు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసి జీవిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున వ్యాపార రంగాన్ని కొనసాగిస్తున్న మార్వాడీలు నిజాయితీగా నిక్కచ్చితమైన సరుకులను అమ్ముతున్నారా అంటే లేదు అని ప్రజలు అంటున్నారు. మార్వాడీలు తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఎక్కడ మసులుకోరని, మానవ సంబంధాలు వారికి వీరికి అసలే కుదరదని చెప్పవచ్చు. వారి పండుగలు పబ్బాలు, వేరు తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వేరు. అయితే బ్రిటిష్ వాడు భారతదేశానికి వచ్చినట్టు మెల్లమెల్లగా చాయ్ గిన్నె పట్టుకొని వచ్చి చాయ్ చేసి నేడు అందనంత ఎత్తుకు ఎదిగి తెలంగాణ ప్రజల వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నా రని తెలుస్తుంది. ప్రతి పట్టణంలో గల్లి గల్లి కి చిన్న చిన్న మిఠాయి దుకాణాలు, రోడ్లమీద చాట్ బండి పానీ పూరి వంటి వ్యాపారాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఈ ఆహారాలలో అంత కల్తీ కలర్ పూసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని ప్రధానమైన ఆరోపణ.

**తెలంగాణ సాంస్కృతిపై తీవ్ర ప్రభావం:**

తెలంగాణలో ఎంత మంది మార్వాడీలు ఉన్నారనేది ఖచ్చితమైన సంఖ్యను తెలుసుకోవడానికి ప్రభుత్వ గణాంకాలు లేదా సమగ్ర సర్వేలు అందుబాటులో లేవు, కాబట్టి కచ్చితమైన సంఖ్య చెప్పడం కష్టం. 'మార్వాడీలు' అనేది ఒక జాతి సమూహాన్ని సూచిస్తుంది, కాబట్టి వీరిని ఒక నిర్దిష్ట వర్గంలో భాగంగా లెక్కించడం కష్టతరం అవుతుంది. భారతదేశంలోని జాతీయ జనాభా గణాంకాలలో లేదా తెలంగాణ రాష్ట్ర జనాభా గణాంకాలలో మార్వాడీలను ఒక ప్రత్యేక వర్గంగా చేర్చలేదు. సాధారణంగా, జనాభా గణాంకాలు మత, ప్రాంతీయ, లేదా భాషా ఆధారంగా విభజించబడతాయి, కానీ మార్వాడీలు ఒక జాతి సమూహం కాబట్టి, వారిని వేరుగా లెక్కించడం కష్టతరం మార్వాడీలు తెలంగాణలో వ్యాపారాలు, ముఖ్యంగా ఆర్థిక, వాణిజ్య రంగాల్లో గణనీయమైన పాత్ర పోషిస్తారు. అయితే, వారి సంఖ్యను అంచనా వేయడానికి తగిన డేటా అందుబాటులో లేదు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు మార్వాడీల ప్రభావం తీవ్రంగా ఉంది. తెలంగాణలో శుభకార్యానికైనా, అశుభకార్యానికైనా తెలంగాణ డప్పు చప్పుళ్ళు ప్రధానంగా ఉండేవి. కానీ నేడు మార్వాడీల ప్రభావం వల్ల ఉత్తరాది రాష్ట్రానికి సంబంధించిన ప్లాస్టిక్ డోలు వాయిద్యం, డీజే వంటి ఆధునిక పరికరాలను ఉపయోగించడం పరిపాటిగా మారిపోయింది. మన సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలిగే విధంగా మార్వాడీల ప్రవర్తన ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలతో ఎక్కడ మమేకమై మార్వాడీలు తెలంగాణ ప్రజలు ఏ ఒక్కరోజు కూడా కలిసి బంతి భోజనాలు చేసిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. హైదరాబాదులో ప్రత్యేకంగా మార్వాడి బజార్లు వెలిసినాయి. ఆర్థికంగా బలపడి రాజకీయాలలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించుకునే విధంగా మార్వాడిని కూడా రాజకీయాలలో అడుగులు పెడుతున్నారని, స్థానికుల మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని, మన పండుగలు పబ్బాలు మార్వాడీల ప్రభావంలో కొట్టుకుపోతున్నాయని అంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తన వ్యాపారాలు చిన్న సూది కాంచన మొదలుపెడితే ఖరీదైన స్వీట్ వ్యాపారాలు వారి చేతుల్లోనే ఉన్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ పుల్లారెడ్డి స్వీట్స్ అంటే ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. పుల్లారెడ్డి స్వీట్లను తలదన్నే విధంగా హైదరాబాదులో పెద్ద పెద్ద దుకాణాలు పెట్టి వ్యాపారం చేసి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయరంగంలో, రియల్ ఎస్టేట్ రంగాలలో బంగారం, ఒక మాటలో చెప్పాలంటే దాదాపుగా అన్ని రంగాలలో మార్వాడీలు వ్యాపారం చేస్తున్నారని చెప్పవచ్చు. తెలంగాణ ప్రజలు మరొక మారు ప్రాంతీయతర ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగించే దిశకు చేరుకుంది. ఇది వెంటనే ప్రభుత్వం గ్రహించి మార్వాడీల యొక్క వ్యాపార విధానాలపై గుత్తి కేంద్రీకరించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఉండాలని విద్యార్థి జేఏసీ మార్వాడికి వ్యతిరేకంగా జంగు సైరన్ మోగించారు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## రుద్రనేత్రం!




'గాజా'లో మారణకాండ
ఇజ్రాయెల్ మ్రోగించిన
మరణ మృదంగం!
స్వార్థం ఎంత కఠినం!
నెతన్యాహు కరగవు!
నీకు 'గాజా' కావాలి
కుటిల లక్ష్యం నీది!
నువ్వెప్పటికి చావవా?
మా సహజకవిపోతన
అక్కడ పుట్టలేదు!
పుట్టివుంటేఅడిగేవాడే
కారేరాజులు-వారేరని?
అమానుష హత్యాకాండ
ఈ భూమిపై ఎందరో
పుట్టారు పోయారు!
నువ్వు ఊరేగుతావా?
లక్షలకొలదీ పిల్లల,
తల్లుల,వృద్ధుల చావులు
ప్రాణం తల్లడిల్లు తోంది!
అలెగ్జాండరేమయ్యాడు?
ప్రజలే ప్రపంచ విజేతలు
ప్రజలరుద్రనేత్రంముందు
నీలాంటి వాళ్ళందరూ
మట్టికలిసిపోవాల్సిందే!
మతం భాషా ప్రాంతం
ఎందుకీ విభేదాలు?
అందరూమనుషులే!
ప్రపంచం మారుతోంది!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# బహుజన ఉద్యమాల పునాది బిఎస్ రాములు




విభేదిస్తూ బయటికి వచ్చారు. ప్రశ్నించిన కొందరిని పార్టీయే వెళ్లగొట్టింది. చేరేవారి సంఖ్య తగ్గుముఖం పట్టింది. వ్యవసాయ రంగంలో వచ్చిన యాంత్రీకరణవల్ల సాగు పనుల్లో కూలీల అవసరం తగ్గుతూ వచ్చింది. ప్రపంచీకరణ ప్రభావంతో కూడా వ్యక్తుల సమీకరణ, ఉద్యమాల ఉధృతి తగ్గిపోయి మనుషులంతా ఎవరి వ్యక్తిగత అవసరాలు వారు పట్టించుకునే మాదిరి మారిపోయారు. సామాజిక మాధ్యమాలు విస్తరించి మనిషిని కదలకుండా కట్టి పడేశాయి. రోడ్డు మీదికొచ్చి పిడికిలెత్తి నినదించేవారే కరువయ్యారు. చివరకు ఎవరి కోసం, ఎవరితో పోరాడాలో తెలియని పరిస్థితిలోకి ఉద్యమాలు నెట్టివేయబడ్డాయి.

బ్రాహ్మణ సామ్యవాదులు 'గతి తర్క తత్వ దర్శన భూమిక' అంతా గందరగోళంగా ఉందని, అర్థం కావడం లేదని నీరుగార్చే ప్రయత్నం చేశారు. అగ్రకుల పెత్తనంలో ఉన్న పుస్తక కేంద్రాలు దీని ప్రతులను అమ్మడానికి నిరాకరించారు. అయినా ఎంతో ఆదరణ లభించి, ఇప్పటికి నాలుగు ముద్రణలుగా విస్తరించింది. ఈ పుస్తకం ఒక మహా యజ్ఞం నుంచి వచ్చిన వజ్రాయుధం అని డా. కొత్తపల్లి విల్సన్ అన్నారు. రచయిత తన అనుభవం నుండి తీసిన చాలా గుణపాఠాలు జోడించి దీనిని రాశారు అని కంచె ఐలయ్య అన్నారు. ఈ పరిణామ దశలో బహుజనులు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన హక్కులకోసం పోరాడి రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని బిఎస్ గత 35 ఏళ్లుగా తన రచన ద్వారా మేల్కొల్పే ప్రయత్నం చేస్తున్నారు.

తన భావజాలాన్ని, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను బహుజనుల్లోకి తీసుకువెళ్లేందుకు బిఎస్ రాములు 1992లో "దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక" ఏర్పాటు చేశారు. దానికి వ్యవస్థాపక అధ్యక్షునిగా రాష్ట్రమంతటా సభలు, సమావేశాలు నిర్వహించారు. ఇందులో గూడ అంజయ్య, మాస్టార్జీ తదితరులు ప్రధాన భూమికలు పోషించారు. సమస్త వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, ప్రాంత, దేశ, భాష వివక్షతలను, అసమానతలను నిర్మూలించడానికి 'దరకమే' ఐక్యవేదిక సాహిత్య సామాజిక సాంస్కృతిక రంగాలలో కృషి చేస్తుందని ప్రకటించారు. అప్పటిదాకా వచ్చిన కథలు వాటి శైలీ శిల్పం, కథా వస్తువుకు భిన్నంగా మాదైన కథా వస్తువు, శైలీ శిల్పం రూపొందించుకోవాల్సి వచ్చింది. అలా కథా ప్రారంభం, పాత్రలు, సంఘటనలు, కథ ముగింపు మొదలైనవన్నీ ఉత్పత్తి కులాలైన, సేవా కులాలైన శూద్ర, అతి శూద్రుల జీవితం, సంస్కృతి, భాష వారి ఆశలు చిత్రించడం, జీవితంపట్ల ఆశ, విశ్వాసం, గెలుపు మాదే అనే దృష్టికోణాన్ని ఇవ్వడం అవసరం అని చెప్పారు. అంతకు ముందు సాహిత్యంలో వీరంతా బలిపశువులైనట్లు విషాదాలు, అణచివేత మాత్రమే చిత్రించేవారు. దాన్ని అధిగమించి జీవితాన్ని ఎట్లా గెలుచుకోవాలో చెప్పాలన్నారు. అందువల్ల దరకమే ఐక్యవేదిక ఏర్పడ్డాక మొత్తం సాహిత్యరంగంలో ఒక మార్పు మొదలయింది.

శ్రామిక, ఉత్పత్తి కులాల అభ్యున్నతికి, కళా రంగాలలో వారి పాత్ర పోషణ గురించి, రాజ్యాంగ హక్కుల సాధనకొరకు, బహుజనరాజ్యాధికారం కోసం గత 35 ఏళ్లుగా తన రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా ఆయా జాతులను మేల్కొల్పుతూనే ఉన్నారు. మారిన కాలమాన పరిస్థితులను వివరిస్తూ వర్తమాన బాధ్యతలను గుర్తు చేస్తూ ఎన్నో పుస్తకాలు రాసి అందరికి అందిస్తున్నారు. ఇందుకోసం లక్షలాది రూపాయల సొంత సొమ్మును వినియోగిస్తున్నారు. ఇలా సామాజిక, తాత్విక, సాహిత్య రంగాలలో బిఎస్ ఏక కాలంలో కృషి చేస్తున్నారు. ఆయన జీవితమంతా వీటి చుట్టూతా పెనవేసుకొని సాగుతోంది.

6. తెలంగాణ ఉద్యమ జీవితం

1995నుండి ప్రారంభమైన మలి తెలంగాణోద్యమంలో తొలినాళ్ళనుంచే బిఎస్ రాములు క్రియాశీల పాత్ర పోషించారు. 1996నుండి ముందుగా భాష, సంస్కృతులపై, ఆ తర్వాత ఉద్యోగాలు, పదవులు, పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం మొదలైన వాటి సాధనకోసం అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగమయ్యారు. దానికోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించారు. వాటిలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగడం లేదన్న అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణ రచయితలు, కళాకారులతో కలిసి కొత్త ప్రతిపాదనలు తెచ్చారు. తెలంగాణాలో చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించడంవల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఆధునిక విద్యను అందుబాటులోకి తేవడం, ఇక్కడ కాలేజీలను పెంచడం ఇవన్నీ ఆనాటి ఎజెండా అంశాలు. తెలంగాణ సాధన ద్వారా దళిత బహుజన వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే దిశగా ఉద్యమం ఉండాలని కృషి చేశారు. 1996 నుండి 2001 వరకు రాష్ట్రసాధన కొరకు 42 సంఘాలు ఏర్పాటు అయ్యాయి. వాటి ఐక్యపోరాటం కోసం గద్దర్, పాశం యాదగిరి, గూడ అంజయ్య, గోరటి వెంకన్న, అందెశ్రీ మొదలైన వాళ్ళతో కలిసి పనిచేశారు.

2001వ సంవత్సరంలో టిఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఉద్యమం రాజకీయ ప్రయోజన ప్రాతిపదికగా మారినా బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసం గురుకుల పాఠశాలలు ప్రవేశపెట్టడం మొదలైన వాటి గురించి ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజల్లో చైతన్యం రావాలన్న ఉద్దేశ్యంతో ప్రతి నెల ఒక పుస్తకం తీసుకు రావాలనుకున్నారు. తెలంగాణ సాహిత్యం, ఉద్యమ సిద్ధాంతాలను విశదీకరిస్తూ ఎన్నో పుస్తకాలను తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డతర్వాత కూడా నిర్మాణాత్మక సూచనలతో పత్రికలకు కొన్ని వందల వ్యాసాలు రాశారు. నూతన ప్రణాళికలను గురించి, నూతన మార్పులను విశదీకరిస్తూ అయిదు పుస్తకాలుగా వేశారు. అందులో మొదటి పుస్తకం 'కొత్త చరిత్ర'. రెండవది 'బంగారు తెలంగాణ', మూడవది 'తెలంగాణ విజన్ దేశానికి దిక్సూచి', నాల్గవది 'కొత్త సిలబస్', ఐదవది 'ఇండియాలో ఫెడరలిజమ్'. కొత్త రాష్ట్రంలో కొత్త విజన్‌తో ముందుకు సాగి సమర్థవంతంగా ఆచరణ చేయగలిగితే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందనేది ఆ పుస్తకాల్లో సూచించబడింది. 2007లో తెలంగాణతల్లి రూపకల్పనలో బిఎస్ పాత్ర ప్రముఖమైనది. అందుకుగాను తెలంగాణ సంబురాలు - 2007లో కేసీఆర్ స్వయంగా బిఎస్‌ను బంగారు గండపెండేరంతో సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వంలో బిఎస్ రాములు 2016 నుండి 2019 వరకు బీసీ కమిషన్ చైర్మన్‌గా పని చేశారు. ఆయన జీవితంలో అదొక మహత్తర ఘట్టమే. ఒక రాజ్యాంగ పదవికి సారథ్యం వహించడం గొప్ప గౌరవంగా భావించక తప్పదు. ఇతర రాష్ట్రాల్లో విశ్రాంత న్యాయమూర్తి స్థాయి వారికి ఇస్తున్న పదవిని సామాజికవేత్త అనే గౌరవంతో వీరికి కట్టబెట్టడం సముచిత నిర్ణయమే. కార్యదక్షుడికి ఇచ్చిన గౌరవంగా దీన్ని భావించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డతర్వాత తాను కోరుకున్న దానికన్నా ఎన్నోరెట్లు ఉత్తమమైన బాధ్యతను తనకు అప్పగించారని బిఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. 3 కోట్ల 70 లక్షల జనాభాలో 2 కోట్ల 20 లక్షలు బీసీలు ఉన్న రాష్ట్రంలో వారికోసం ఏర్పడ్డ కమిషన్ ఛైర్మన్‌గా పదవీ స్వీకారం చేశాక చాలా విషయాలు కొత్తగా ఆయనకు అవగతమయ్యాయి. ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చాలా దగ్గరగా, సన్నిహితంగా చూసే అవకాశం దొరికింది.

ఆ నేపథ్యంతో భారత రాజ్యాంగ విలువల ఆధారంగా 'భారత రాజ్యాంగ ముఖ్యాంశాలు' అనే పుస్తకం కూడా రాశారు. ఇతర రాష్ట్రాల బీసీ కమిషన్ నివేదికలను అనువాదం చేసి ముద్రించడం జరిగింది. మండల కమిషన్, ఎమ్ ఎస్ జనార్ధనం కమిషన్, అనంతరామన్ కమిషన్, మురళీధరరావు కమిషన్ మొదలైన వాటిని తెలుగు చేసి ప్రచురించడం జరిగింది. కమిషన్ ఛైర్మన్‌గా అవగాహన, పరిణతి పెరిగి ఏది రాసినా రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను అనుసరించి రాయడం జరిగింది. అత్యంత పేదరికంలో ఉన్న 17 కులాలను గుర్తించి 14 కులాలను బిసి(ఎ)లో, 3 కులాలను బిసి(బి)లో చేర్పించడం జరిగింది. కొంతమంది మతం మార్చుకున్నప్పటికీ కులవృత్తులు మారలేదు. అటువంటి బిసి (ఇ) గ్రూపులోని 14 కులాల వారికి రిజర్వేషన్ శాతం పెంచాలని ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగింది.


బలహీన వర్గ విద్యార్థులకు హాస్టళ్లకు బదులుగా రెసిడెన్షియల్ స్కూల్లు ఏర్పాటు చేయాలనే కల తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నెరవేరింది. ఉద్యమంలో ఉన్నప్పుడు చేయాలనుకున్నవి కొన్ని ప్రభుత్వంలోకి వచ్చాక సాధికారికంగా చేయడం జరిగింది. అలా గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఐఏఎస్ అధికారులు వందలాది మందిని కలుసుకొని వారితో బీసీ అవసరాలపై చర్చించడం జరిగింది. పలు కుల సంఘాల నాయకులకు

తరువాయి రేపటి సంచికలో

- బద్రి నర్సన్
ఫోన్: 9440128169

## మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**చేవెళ్ల, ఆగస్టు 22 (జనం సాక్షి) :** మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ప్రవస్ యోజన పల్లెకు పల్లెకు భాజపా" కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నంలతో కలిసి మహిళా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నరేంద్ర మోడీ కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఆపరేషన్ సింధూరిలో మహిళలకు ప్రార్ధనత ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఆడపిల్లలకు పుడితే వారికి సుకన్య సమృద్ధి పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో 500 రూపాయలు మహిళల అకౌంట్లో వేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినప్పటి నుంచి నాలుగుసార్లు వచ్చే బస్సులు రెండు సార్లు వస్తున్నాయని వాటికి సరైన సౌకర్యాలు లేక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలకు అధికారం ఇచ్చారని ఒక్కసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. తమ పార్టీ నాయకులు గెలుపు కోసం నిరంతరం పోరాడతానని వారు గెలుపులో ముందుంటానని తమ పార్టీ నాయకులు గెలుపు కోసం నిరంతరం పోరాడతానని వారు గెలుపులో ముందుంటానని అన్నారు. తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్, చేవెళ్ల మండల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి, నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనా రెడ్డి, అశోక్, జయసింహ రెడ్డి, మల్లారెడ్డి, గణేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దొంగలు పడ్డారు..!!

- ఫోర్జరీ సంతకాలతో 6.04 లక్షలు స్వాహా
- ఖాతాదారు ఫిర్యాదుతో వెలుగు చూసిన వైనం
- తాండూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు
- పోలీస్ల అదుపులో ముగ్గురు నిందితులు
- వివరాలు వెల్లడించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు





**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనం సాక్షి) :** ఇంట్లో డబ్బులు దాస్తే దొంగల భయం.. బ్యాంకుల్లో ప్రజల సొమ్ము భద్రంగా ఉంటుందని దాస్తే. కంచె పొలాన్ని మేసినట్లు బ్యాంకులో పని చేసే ఒక ఉద్యోగి ఖాతాదారుకు తెలవకుండా అమాంతం సొమ్ము మింగేశాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జరిగింది. బ్రాంచ్ మేనేజర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. 2008 -2011 సంవత్సరంలో అప్పటి దక్కన్ గ్రామీణ బ్యాంక్ తాండూర్ శాఖలో విశాలాక్షి అనే మహిళ 99 వేల తో ఫిక్స్ డిపాజిట్ చేసిందని దాని కాల పరిమితి 29 జూలై 2004లో ముగిసిందని తెలియజేశారు. ఆమె బ్యాంకుకు వచ్చి తమ పిక్స్ డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని బాండ్ ఇవ్వడంతో సిస్టంలో వివరాలు సేకరిస్తే 2004 సెప్టెంబర్ నెలలో ఫిక్స్ డిపాజిట్ పై ఉన్న సొమ్ము విడ్రా దాన్ని క్లోజ్ చేసినట్లు తేలిందని అన్నారు. ఈ విషయం ఆమెకు చెప్పడంతో తన దగ్గర ఉన్న ఒరిజినల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్లను చూపి బాండ్ తన దగ్గర ఉండగా డబ్బులు ఎలా డ్రా చేస్తారు డిపాజిట్ ఎట్లా క్లోజ్ చేస్తారని ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ జరిపినట్లు తెలియజేశారు. దక్కన్ గ్రామీణ బ్యాంక్ లో పని చేసిన ప్రేమ్ సింగ్ అనే ఔట్సోర్స్ ఉద్యోగి 2024 జులైలో ఖాతాదారుకు తెలియకుండా ఫిక్స్ డిపాజిట్ సొమ్ము ఏటీఎం ద్వారా డ్రా చేసినట్లు గుర్తించామని తెలియజేశారు. అప్పట్లో అదే బ్యాంకులో పనిచేసిన ఔట్సోర్సు ఉద్యోగి ప్రేమ్ సింగ్2024 లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాండూర్ శాఖలో పనిచేస్తున్న కారణంగా ఇది సాధ్యమైందని అన్నారు. దక్కన్ గ్రామీణ బ్యాంక్ పేరుతో ఉన్న రెండు ఖాళీ బాండ్లను తీసుకొని పూరించి అప్పటి బ్యాంకు మేనేజర్ సంతకం ఫోర్జరీ చేసి రెండు కొత్త ఫిక్స్ డిపాజిట్ బాండ్లను సృష్టించి బాండ్ సొమ్ము కాజేసినట్లు తెలియజేశారు. రెండు ఫిక్స్ డిపాజిట్ లపై దాదాపు ఆరు లక్షల నాలుగు వేలను విడ్రా చేసినట్లు తెలియజేశారు. నకిలీ అసలు బాండ్ల పై ఉన్న చేతిరాతను పరిశీలిస్తే తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పని చేసిన ప్రేమ్ సింగ్ చేతిరాతకు రూడీ అయిందని తెలియజేశారు. ఈ విషయమై తాండూరు పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసామని అన్నారు. నకిలీ సంతకాలు నకిలీ బాండ్లతో డిపాజిట్ల సొమ్ము కాల్ చేసిన ఖాతాదారుకు నష్టం జరగకుండా డిపాజిట్ పై రావలసిన మొత్తం సొమ్ము ఖాతాదారుకు అందజేస్తామని ఆయన తెలియజేశారు ఇదే విషయమై తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాండూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు విత్ డ్రా గోల్ మాల్ చేసిన ఫిర్యాదు తమకు అందిందని తెలియజేశారు. తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విశాలాక్షి అనే పేరు గల మహిళా కొన్ని సంవత్సరాల క్రిందట ఫిక్స్ డిపాజిట్ బ్యాంకులో చేశారు. అయితే ఫిక్స్ డిపాజిట్ కాలపరిమితి ముగిసిన అనంతరం సదరు మహిళ బ్యాంకులో డబ్బులు డ్రా చేసేందుకు వెళ్ళింది. దీంతో బ్యాంకులో ఇంతకుముందే విత్ డ్రా చేసిన విధంగా చూయించడంతో బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు అవాక్కయ్యాడు. దీంతో విశాలాక్షి మహిళ బ్యాంకు అధికారులను నిలదీయడంతో బ్యాంకు మేనేజర్ బ్యాంకులో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రేమ్ పైన అనుమానాలు రావడంతో బ్యాంకు మేనేజర్ ఫిక్స్ డిపాజిట్ చేసిన విశాలాక్షి మహిళతో ఫిర్యాదు తీసుకొని ఈనెల 16వ తేదీన తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు విశాలాక్షి అనే మహిళా ఫిక్స్ డిపాజిట్ మెచ్యూరిటీ గడువు ముగియడంతో బ్యాంకుకు రావడంతో విషయం వెలుగులోకి రావడం జరిగిందని తెలిపారు. దీంతో బ్యాంకులో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రేమ్ ను అదుపులో కి తీసుకొని విచారణ చేపడుతున్నట్టుగా తెలిపారు. ఇప్పటివరకు సుమారు రెండు ఫిక్స్ డిపాజిట్లకు సంబంధించిన ఆరు లక్షల నాలుగు వేల(6,04,000)రూపాయలను స్వాహా చేసినట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈయనకు సహకరించిన వారు ఎవరెవరు ఉన్నట్లుగా విచారణ చేపట్టిన పడుతున్నట్లుగా తెలిపారు. కాగా ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## బురాన్‌పల్లిని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా..

- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనం సాక్షి) :** బురాన్‌పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర - 2025లో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్‌పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళు తుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా జరువుకోవాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**మొయినాబాద్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** గ్రామాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరూ కలిసి సక్రమంగా చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూధన్రెడ్డిలు అన్నారు. శుక్రవారం వసుల జాతర అనే కార్యక్రమాన్ని మొయినాబాద్ మండలంలో వలు గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమంగళారంలో వనులు జాతర ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాకారంలో మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ మహేందర ముదిరాజ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలిగవల్లి శ్రీనివాసయాదవ్లు కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్నమంగళారంలో అధికారులు మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, సురంగల్ కమ్మరి యాదగిరి చారి హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన, పల్లగొల్ల అశోక్ యాదవ్ హనుమంతు యాదవ్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** సచివాలయం లో రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించారు.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు.ఉప్పల్-నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

## పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి





**పెద్దేముల్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండలంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పర్యటించరు. బండపల్లి, ఇందూర్ గ్రామాలలో రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన మరియు సిద్ధన్న మడుగు తండా లో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో తాండూర్ నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలు శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, కంపోస్ట్ షెడ్లు, కోళ్ళ ఫామ్, మేకల షెడ్లులతో మండలానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.అలాగే తాండూర్ నియోజకవర్గానికి, ప్రభుత్వ ఐటిఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ ఐటిఐ సెంటర్ ప్రారంభించినట్లు వారు తెలిపారు.గ్రామాలలో యువతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.టి పి సి సి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్. మాజీ డిసిసిబి చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి. జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి .జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి. టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్. ఇందుర్ నరేందర్ సెట్,ప్రకాశం.యువ నాయకులు రుద్రారం మైపాల్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.ఉప్పరి మల్లేశం. రవి శంకర్. జితేందర్ రెడ్డి. కొమ్ము గోపాల్ రెడ్డి డివై నర్సింలు. బంద్యప్ప. మండల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అరెస్ట్




**మొయినాబాద్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ముందు భారీ కేడ్లను అడ్డం పెట్టి పోలీసులు ఆయన కాన్వాయ్ను అడ్డుకున్నారు. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టును అడ్డుకోవడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి విఫలయత్నం చేశారు. రెండు రోజుల పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు చేవెళ్లలో పలెపల్లెకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్నం ఆ కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ లో రోడ్లు, విద్యుత్ మరణాలను నిరసిస్తూ చేపట్టిన సచివాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరారు. మధ్యాహ్నం 1 గంటలకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగానే అప్పటికే భారీ కేడ్లు అడ్డం పెట్టి పోలీసులు రాంచంద్రరావు కాన్వాయ్ ను అడ్డుకున్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెంటనే రోడ్డు బైఠాయించి అరెస్టును అడ్డుకునే. ప్రయత్నం చేశారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డుపై బేటాయించిన వారితోపాటు రాంచంద్రరావును అరెస్టుచేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

### పరిస్థితి ఘోరం : రాంచందర్రావు

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో రోడ్లు, విద్యుత్ లైన్ల పరిస్థితి ఘోరంగా తయారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు అన్నారు. మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాల కాలంలో వరదల బీభత్సం, మ్యాన్పోల్స్, రోడ్లు, విద్యుత్ లైన్లపై అప్రమత్తంగా ఉండాలని గతంలోని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించామన్నారు. అయినా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో రామంతాపూర్, అంబర్పేట, సికింద్రాబాద్లో విద్యుత్ ప్రమాదాలు జరిగి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. హైదరాబాద్లో నెలకొన్న పరిస్థితులపై శుక్రవారం బీజేపీ సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. ఆ కార్యక్రమానికి వెళ్తుండగా పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వాన్ని పనిచేయమని చెబితే అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందన్నారు.

## కోర్టు స్టే ఉన్నా భూమి విరాసత్

- అసలు పట్టాదారుడి పేరు మార్పు
- డూప్లికేట్ పట్టాదారుడు పేరు చేర్చారు



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు కోర్టుల మీద చట్టాలమీద పేద ప్రజల మీద ఎలాంటి గౌరవం గాని జవాబుదారీతనంగాని ఏ మాత్రం లేదు. కేవలం అధికారం డబ్బులు ఉన్న వారి మీదనే ప్రేమ గౌరవం ఉన్నట్లు కనిపిస్తుంది ఇందుకు నిదర్శనం ఫరూక్ నగర్ మండలంలోని వెల్జర్ల గ్రామ శివారు సూర్యరావు నగర్. సర్వే నంబర్ 40/ఇలో మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 39 గుంటల భూమిపై పళ్లటి జగదీశ్వర్ కు మరో వర్గానికి షాద్ నగర్ అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టులో వివాదం కొనసాగుతుంది. ఈ భూమిపై కోర్టు స్టే ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చింది. ఎలాంటి క్రయవిక్రయాలు జరగకూడదని 2/5/2025 నాడు స్టే ఇచ్చిన కూడా ఫరూక్ నగర్ మండల రెవెన్యూ అధికారులు దాన్ని పక్కన పెట్టేసి భూభారతిలో కోర్టు స్టే ఇంజక్షన్ ఆర్డర్ అని నమోదు అయ్యి ఉన్నా కూడా భూభారతిలో ఒరిజినల్ పట్టాదారుని పేరు మార్చి మరొకరి పేరును చేర్చి భూమి విరసత్ చేశారు. దీంతో బాధితులు మండల తహశీల్దార్ ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఫరూక్‌నగర్ మండల రెవెన్యూ సిబ్బందిపై ఇప్పటికే రకరకాల విమర్శలు వెల్లవెత్తుతున్నాయి చాలా కాలంగా ఇక్కడే తిష్టవేసి వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 ఆగస్టు 2025

# అభివృద్ధి వేగం చేసేందుకే పనుల జాతర

**● కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనం సాక్షి) :** అభివృద్ధి వేగం పెంచడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవా రం ధన్వాడ మండల కేంద్రం లో పనుల జాతర కార్యక్ర మాన్ని ఘనంగా ప్రారంభిం చారు. ముందుగా ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాల యానికి సమీపంలో రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టే అంగన్ వాడీ భవన నిర్మాణానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెంకట్రామ రెడ్డి, డీఆర్ డీ ఏ మొగులప్ప, జిల్లా పం చాయతీ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. అలాగే ధన్వాడ ప్రధాన రహదారికి పక్కన గల ప్రభుత్వ స్థలంలో రూ. 3 లక్ష ల నిధులతో నిర్మించే సామూ హిక మరుగుదొడ్ల నిర్మాణానికి సైతం భూమి పూజ చేశారు. అనంతరం నారాయణ పేట మండలంలోని లింగంపల్లి



గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణ పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పనుల జాతర కార్య క్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం స్వచ్ఛ భారత్ మిషన్, పీ.ఆర్ కు సంబం ధించిన రూ. 17.51 కోట్ల నిధులతో జిల్లాలో 2190 చేపట్టడం జరుగుతుంద న్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంర క్షణ కార్యక్రమాలు, అదేవి ధంగా వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టిక ల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్య క్రమాలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా లింగంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఒకే ఒక్క ఉపాధ్యాయు రాలితో కొనసాగుతోందని స్వయంగా సదరు ఉపాధ్యా యురాలే జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ డీఈఓ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూజ, ఎంపిడిఓలు వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్, ఎంపిఓ, ఏపిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :** సిద్దిపేట తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట యూనిట్ మరియు కలెక్టరేట్ యూనిట్ కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో జిల్లా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సెప్టెంబర్ ఒకటి నాడు కాంట్రిబ్యూటీ పెన్షన్ స్కీము తొలగించి పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని లలిత కళాతోరణం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై సమావేశ విజయవంతం చేయాలని ఉద్యోగులు ఎదుర్కొన్నటువంటి అన్ని సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ గారికి అలాగే ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేదిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగులకు హామీ నెరవేర్చాలని మంత్రివర్గం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కనుగుణంగా ప్రతినెల 700 కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెల్లిస్తామని ఇప్పటివరకు చెల్లించలేదని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి పాత పెన్షన్ విధానాన్ని పునాది చూస్తామని చెప్పి దానికి అనుగుణంగా కూడా అడుగులు వేయడం లేదని ప్రతి సమస్యకు ఒక కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తుందని దీని ద్వారా ఉద్యోగులలో నిరాశ నిస్పృహలు ఉన్నాయని ఉద్యోగుల ప్రతి ఐదు సంవత్సరాలకు ఇస్తున్నటువంటి వేతన స్థిరీకరణ సంబంధించిన రిపోర్ట్ను రాష్ట్ర ప్రభుత్వం తెప్పించుకోవాలని వీటన్నిటి సమస్యలపై జేఏసీ తలపెట్టిన బస్సు యాత్ర విజయవంతం చేయాలని సిద్దిపేటలో కూడా ఒక సభను నిర్వహించాలని కేంద్ర సంఘాన్ని కోరుతామని దానికి అనుగుణంగానే ఉద్యోస్తులందరూ సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు శశిధర్ కార్యదర్శి పోతుల సత్యనారాయణ రామ్మోహన్ కార్యదర్శి సుమన్ సాయి శ్రీకాంత్ యూనిట్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**● టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**



**సదాశివపేట, ఆగస్టు 22 (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సదాశివపేట మండలంలోని ముబారక్పూర్ (బి) గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 20 నెలల కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పనులను చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఊరురా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, ఎంపీడీవో లక్ష్మి, డి ఈ సుభాన్, ఏ ఈ కోటేశ్వరరావు, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, నాయకులు రవి, ప్రభు, గ్రామపంచాయతీ సెక్రటరీ వనజ, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం మన అందరి బాధ్యత

**నంగునూర్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** డ్రగ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం తెలంగాణను మరియు డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చే కార్యక్రమంలో భాగంగా యువతలో డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు గ్రామాలలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్"ను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 24 క్రికెట్ టీమ్స్, 10 వాలీబాల్ టీమ్స్ ఏర్పాటు చేసి ము %శీ%డ్రాయి గ్రామంలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల లను తరిమి కొట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు. యాంటి డ్రగ్ సోల్జర్ "యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ



నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకము, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, వివిధ గ్రామాల క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయండి

**● జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు**



**చేర్యాల, ఆగస్టు 22 (జనంసాక్షి) :** చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీ సోమవారం జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని చేర్యాల రూరల్, చేర్యాల టౌన్, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల ను చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య కోరారు. శుక్రవారం రోజున చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో జేఏసీ సమావేశంలో నరసయ్య పంతులు మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఈనెల 5వ తేదీ నుండి 18వ తేదీ వరకు బైక్ ర్యాలీలు జయప్రదంగా నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చిన ఏ మాత్రం స్పందన లేదన్నారు. చేర్యాల అభివృద్ధి కావాలంటే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేర్యాల ప్రాంత ప్రజల ఇబ్బందులు పరిష్కారం కావాలంటే రెవిన్యూ డివిజన్ ప్రకటించడంమే పరిష్కారమని తెలిపారు. రెవిన్యూ డివిజన్ జేఏసీ లోని అన్ని భాగస్వామ్య పార్టీలు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, వాణిజ్య వర్తక సంఘాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, కార్మిక, యువజన, సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని 25వ తేదీన దుద్దెడ క్రాస్ రోడ్డు వద్ద జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్, పాండు, కరుణాకర్, సంజీవులు, నారాయణ రెడ్డి, సంతోష్, మల్లేశం, సత్తిరెడ్డి, యాదగిరి, కిషన్, వెంకట్, తిరుపతి రెడ్డి, శ్రీహరి, రాజేందర్, సాగర్, అంజయ్య, బాలనర్సు, మానస, పార్వతి, ప్రభాకర్, దాసు తోపాటు అన్ని పార్టీల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా వీరన్నపేట క్రాసింగ్ జాతీయ రహదారి



**చేర్యాల, ఆగస్టు 22 (జనంసాక్షి) :** జనగామ నుండి దుద్దెడ వరకు కొత్తగా నిర్మించిన జాతీయ రహదారి ముస్త్యాల గ్రామ ప్రగతి హై స్కూల్ వద్ద నిర్మించిన కల్వర్టు దగ్గర రోడ్డు సమాంతరంగా వేయకపోవడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంతకు మునుపు ఇదే స్థలంలో రోడ్డు క్రాస్‌గా ఉండడంతో అనేకమంది ప్రయాణికులు ప్రాణాలను కోల్పోయారు. సాలక్ పూర్ స్టేజి నుండి ప్రగతి స్కూల్ వరకు రహదారి దిగువకు ఉండడంతో వాహనాలు వేగంగా వచ్చి కల్వర్టు దగ్గర గుంతలు ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి శాఖ, రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకపోవడంతో ప్రయాణికులు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

**● డీఎస్పీ లింగయ్య**

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 (జనం సాక్షి) : క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచుతాయని నారాయణపేట డిఎస్పీ ఎన్. లింగయ్య అన్నారు. శు క్రవారంనారాయణపేట జిల్లా మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలను డిఎస్పి లింగయ్య ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు ప్రతిరోజు క్రీడలలో పాల్గొనడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అలాగే ఉద్యోగ అవకాశాల్లో రెండు శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ఈ పోటీలలో అండర్ 14, అండర్ 16, అండర్ 18, అండర్ 20 వయస్సు విభాగాలలో దాదాపు జిల్లా నలుమూలల నుంచి 300



మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 30 31 తేదీలలో మహబూబ్నగర్ లోని పాలమూరు యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ ఈ ధర్మరాజు గ్రౌండ్ కాంట్రాక్టర్ బాలకృష్ణ రూప బీరప్ప అథ్లెటిక్ కోచ్ భరత్ గణేష్ సరిత నవీన్ వేదాంతి హేమ అజయ్ మహేష్ భాను ప్రసాద్ విజయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో పాలు అభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 22 (జనం సాక్షి) :** ఘనపురం మండల పరిధిలోని పాలు అభివృద్ధి పనుల కార్యక్రమాలలో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి శ్రీకారం చుట్టారు. సాల్కెలాపురంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం ను స్థానిక మండల నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు అనంతరం అప్పారెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను తెలుసుకొని త్వరలోనే ఉపాధ్యాయుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం ఘనపురం 2.88 కోట్లతో నిర్మించిన వీరన్న గట్టు బిడ్జిని ప్రారంభించారు. అనంతరం 45 లక్షలతో నిర్మించనున్న మత్స్యకారుల సమూహిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ మన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెబడుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నేడు అనేక పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగింది అని ప్రతి పల్లెలలో గ్రామాలలో కాంగ్రెస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వారి గృహాలను అద్భుతంగా కట్టుకుంటున్నారు అని రెండు పడకల గదుల మొదటి విడుత లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లో ప్రభుత్వం జమా చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండ్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, వెంకట్రావు, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, రవి నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఆగారం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ మద్యం పట్టివేత



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22** (జనం సాక్షి) : మహబూబ్ నగర్ జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్ ఆదేశానుసారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం మహబూబ్ నగర్ పట్టణం లోని వెంకటేశ్వర కాలనీ వందన విహార్ అపార్ట్ మెంట్ నందు నివాసముంటున్న జి. సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి ఇంటి నందు తనిఖీలు చేయడం జరిగింది. ఇట్టి తనిఖీలలో వివిధ బ్రాండ్ల కు చెందిన (33) డిఫెన్స్ మద్యం సీసాలు లభ్యమైనాయి. ఈ మొత్తం మద్యం సీసాల విలువ (90) వేల వరకు ఉంటుంది . ఇతడు ఇట్టి మద్యం సీసాలను రిటైర్డ్ ఆర్మీ వ్యక్తుల దగ్గర కొంటున్నట్లు విచారణలో తెలిపినాడు. సుదర్శన్‌రెడ్డి వారి దగ్గర కొని మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకు వినియోగ దారులకు గుట్టుచప్పుడు కాకుండా సరఫరాచేస్తున్నాడు. ఇతడిపై గత రెండు నెలల నుంచి గట్టి నిఘా ఉంచి పట్టుకోవడం జరిగింది. అతడు వినియోగిస్తున్న సెల్ ఫోన్ తో పాటు తనిఖీలలో లభ్యమైన (33) మద్యం సీసాలను (25) లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకొని సుదర్శన్ రెడ్డిపై కేసు నమోదు చేయడం జరిగింది. విచారణ లో తేలినది ఏమనగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులలోని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకై ఆర్మీ క్యాంటీన్ లోని మద్యం ను వినియోగించుకోకుండా తమ కోటా లోని మద్యం సీసాలను సుదర్శన్ రెడ్డి లాంటి వ్యక్తుల ద్వారా సాధారణ వినియోగ దారులకు అమ్ము చున్నారని తేలినది. ఇక ముందు ఇట్టి ఆర్మీ ఉద్యోగులపై కూడ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహబూబ్ నగర్ పట్టణం లో కొంత మంది నిర్వహించే ఫంక్షన్‌లలో, పార్టీలలో కూడ డిఫెన్స్ మద్యం సరఫరా చేస్తున్నట్లు విచారణ లో తేలింది, అట్టి సందర్భాలలో ఫంక్షన్ హాల్ నిర్వహాకులపై కూడ కఠిన చర్యలు తీసుకుంటామని, డిఫెన్స్ మద్యం లేదా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం ఎవరైనా అమ్ము చున్నట్లు అనుమానం వచ్చిన అట్టి వ్యక్తుల సమాచారమును 87126 58872 నెంబర్ కు తెలిపిన చో వారిపై నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్ తెలిపారు. ఇట్టి తనిఖీలలో పాల్గొన్న టాస్క్ ఫోర్స్ సీఐ కవిత, ఎస్ఐ రాజేందర్ మిగతా సిబ్బందిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిప్యూటి కమీషనర్ విజయ భాస్కర్‌రెడ్డి అభినదించారు.

# యూరియాకు బదులుగా నానో యూరియా వాడండి

**● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**

**తూప్రాన్, ఆగస్టు 22 (జనం సాక్షి) :** రైతులు యూరియాకు బదులుగ నా నో యూరియాని వాడాలని ఇక ఎకరా పొలానికి ఒక లీటర్ నాను యూరియా గ అవసరం అని పిచికారి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. యూరియా లభించడం లేదని ఆందోళన చెందవద్దని వీరియాతో సమానంగా పనిచేసే నానో యూరియా స్ప్రే చేయాలని సూచించారు. మండలం ఇస్లాంపూర్ గ్రామ శివారు గల రామప్ప దేవాలయం సులబ్ కాంప్లెక్స్ ను వెంకట రత్నాపూర్ గ్రామంలో20 లక్షల తో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశం లో మాట్లాడారు . యూరియా దొరకడం లేదని ఆందోళన చెందవద్దని యూరియా సమానంగా తో సమానంగా పనిచేసే నానో ఎరువు లిక్విడ్ వాడాలని సూచించారు. ఒక యూరియా బస్తతో సమానంగా నానో ఎరువు లీటర్ తో సమానంగా పనిచేస్తుందని రైతులు ఆధర్య పడవద్దని



అన్నారు. తెలంగాణ పనుల జాతర 2025, పంచాయతీ రాజ్ గ్రామీనాభివృద్ధి శాఖ కింద రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు నిర్మాణం పూర్తి అయిన పనుల ప్రారంభించారు కొత్త పనులకు శంకుస్థాపన చేయడం లో భాగంగా వెంకటరత్నాపూర్ గ్రామంలో ఇస్లాంపూర్ గ్రామ ములో రామప్ప దేవాలయం వద్ద స్వచ్ఛ భారత్ మిషన్ మరియు గ్రామ పంచాయతీ ద్వారా 3.0 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లని ప్రారంభించారు, అలాగే వెంకట్ రత్నాపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు 20 లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మొక్కను నాటారు, ఉపాధి హామీ పథకంలో కొత్తగా మంజూర పశువుల షేడ్స్ నాలుగురు లబ్ధిదారులకు ఒకరికి వర్మి కంపోస్ట్ ప్రొసీడింగ్ ఆర్డర్స్ కలెక్టర్ అందజేశారు. మండలంలో ప్రతి గ్రామంలో వివిధ రకాల పనులు ప్రారంభించి భూమి పూజ చేశారు. జిల్లాలో పనుల జాతరలో భాగంగా 20 కోట్ల పనులు పనులు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎల్‌పీవో యాదయ్య, తహసీల్దార్ చెంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ సతీష్ కుమార్ విద్యుత డి ఈ సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కల్పన, నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మధు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతాంగానికి యూరియా అందించడంలో
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 22(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వాలని బ్లాక్ మార్కెటు అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కామ్రేడ్ గౌని ఐలయ్య, కామ్రేడ్ మండల వెంకన్నలు ప్రసంగిస్తూ రాష్ట్రంలో యూరియా కొరతతోనే రైతాంగం అనేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతున్నాయని అన్నారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్ల మెట్రిక్ టన్నుల యూరియా అవసరము ఉండగా కేవలం 3 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం తోని దోబూచలాడుతున్నారని, ఇవాళ యూరియా కొరత వల్ల వరి, పత్తి మొక్కజొన్న, అపరాల పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. రాష్ట్రంలో మంత్రులు యూరియా కొరతలేదని ఇబ్బడి ముబ్బడిగా ఉన్నదని అంటున్నా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని చెబుతున్నారు. ఇవన్నీ కూడా రైతాంగాన్ని మోసపుచ్చటం తప్ప మరొకటి కాదని అన్నారు. యూరియాను ప్రభుత్వ మద్దతుతోనే బ్లాక్ మార్కెట్ చేశారని ఎకరానికి ఒక కట్ట ఐదు ఎకరాలకు రెండు కట్టలు అని చెప్పి మంత్రులు ప్రకటిస్తున్నారని ఎకరా ఎకరానికి మూడు కట్టలు అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు చేకోర పక్షుల్లాగ వేచి చూస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు వ్యవసాయ రంగం పట్ల వివక్షత విడనాటి మందు కట్టలు ఇవ్వాలని అన్నారు. రైతాంగం కోరుతున్నది యూరియా కట్టలని అవసరం లేనటువంటి నానో యూరియా అధిక రేటుకు అంట పెట్టడం సరికాదని అన్నారు వ్యవసాయ శాఖ దృష్టి పెట్టి బ్లాక్ మార్కెట్ జరగకుండా సొసైటీ ద్వారా వ్యాపారస్తుల ద్వారా యూరియా అందించాలని అన్నారు. లేనియెడల దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బందారి ఐలయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, మోకాల మురళీకృష్ణ, హలావత్ లింగ్యా, శ్రీధర్, సక్రు, యాకన్నా, , బట్టు చైతన్య, బోనగిరి మధు, చారీ హరీష్ గజ్జి లింగన్న, ఎస్ కే బాబు, తోకల వెంకన్న, చింత వెంకన్న, డివిజన్ నాయకులు పాపయ్య, పర్వత కోటేష్, తాజ్ పాషా, కోటం అంజయ్య, ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ, గణేష్ పొన్నం రమ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**మంగపేట ఆగస్ట్ 22(జనంసాక్షి) :** అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, సమయ పాలన పాటించక పోయిన వారి పట్ల కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పి పాఠశాలలో అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సంక్షేమ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్, జడ్పీ పాఠశాలలో తనిఖీ నిర్వహించి విద్యార్థులతో సబ్జెక్టుల వారిగా వివరాలను అడిగి తెలుసుకుని తెలుగు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించి పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం రక్త పరీక్షల గదిని, పరిశీలించి డెలివరీ రూము, మందుల నిలువ గదిని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఇన్ పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలను వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వలకుదులను పరిశీలించి వైద్య సేవలకు సరిపడా మందులు ఎమర్జెన్సీ మందుల నిలువను ఉంచుకోవాలని లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి మందులను నవంకూర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. అనంతరం మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని విద్యార్థుల వసతి గృహాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, అలాగే గ్రామాల్లో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని సంబంధిత మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ తుమ్మ స్వప్నిత, సిహెచ్ఓ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరోళ్లే పగోళ్లయ్యారు!

- నా ఆస్తిని లాక్కునే కుట్ర చేస్తాండ్రు
- నా కుటుంబానికి ప్రాణహాని ఉంది
- ఓ బాధితుని ఆవేదన



**భీమదేవరపల్లి, ఆగస్టు 22(జనం సాక్షి) :** 'నా అనుకున్న నా ఊరి వాళ్ళే నా భూమిపై కన్ను వేశారని, తాతల కాలం నుండి వారసత్వంగా వస్తున్న నా భూమిని కాజేసే కుట్ర పన్నుతున్నారు' అని భీమదేవరపల్లి మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి సారయ్య ఆవేదన చెందారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.నాకు ఉన్న భూమి సర్వేనెంబర్ 272/బీ/1/1/2 లో 10 గుంటలు భూమి నాకు పట్ట పాసు బుక్కు ఉందన్నారు.గత సంవత్సరాల నుండి మా తాత నుండి మా తండ్రి వరకు పహానీ రికార్డులో ఉందని తెలిపారు.నాకు ఉన్నటువంటి 10 గుంటలో నాలుగు గుంటల్లో పశువుల కోసం రేకుల షెడ్డు, పశుగ్రాసం ఉండగా మిగిలిన ఆరు గుంటల్లో వరి పొలం ఉందన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన కొందరు దానం ఇచ్చిన భూమి అని అంటున్నారు.కానీ దానం ఇచ్చిన వారికి ఎలాంటి ఆధారం లేదని అన్నారు.ఆ భూమి ఆయనది కాదని అన్నారు.గ్రామానికి చెందిన కొందరు దానం ఇచ్చిన భూమిని నీవు కబ్జా చేసావని పేర్కొంటూ రేకుల షెడ్డు ను ధ్వంసం చేశారని తెలిపారు.ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 11 మందిపై కేసు నమోదు అయినట్లు వెల్లడించారు.అయినప్పటికీ వారి తీరు మారకుండా పదేపదే నా భూమిని లాక్కునే కుట్ర చేస్తున్నారని తెలిపారు. తనకు, తనకు కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని మమ్మల్ని కాపాడాలని ఆయన కోరారు.

## కాగజ్ నగర్ బిజెపి బంద్ విజయవంతం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ బందుకు శుక్రవారం పిలుపునిచ్చింది. దీంతో విద్యా సంస్థలు మూసివేసి బందుకు మద్దతు తెలిపారు. అలాగే పట్టణంలోని వ్యాపారస్తులు దుకాణాలను మూసివేసి బందుకు సహకరించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు గత ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని, పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్షకు ఎమ్మెల్యే పూనుకున్నారు. దీంతో బిజెపి పట్టణ శాఖ బందుకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ,కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మొదట ఎమ్మెల్యే నివాసం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ బయలుదేరి మార్కెట్ రోడ్డు ,ఎంజీ రోడ్డు, పోలీస్ స్టేషన్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దెబ్బటి శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు పుల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- రూ. 7 కోట్ల అభివృద్ధి పనులు పనుల జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 22(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీఠ వేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని పాలకుర్తి, మైలారం, విస్నూరు, వల్మిడి, ముత్తారం గ్రామాల్లో రూ. 7 కోట్లతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పనుల జాతరలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలాబివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు తగిన ప్రాధాన్యతనిస్తామని అన్నారు. అందుకు తగిన విధంగా నిదులను వెచ్చిస్తున్నామని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర పురోభివృద్ధి సాదిస్తుందని అన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తూ అభివృది పనులను అర్హులందరికి పథకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. వల్మిడి నుంచి తీగారం వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు డి ఆర్ డి ఓ పీడీ వసంత, అదనపు పీడీ నూరోద్దీన్. ఎంపీడీవో రమీందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, రాపాక సత్యనారాయణ. గిరగాని కుమారస్వామి. డాక్టర్ సిద్దార్థరెడ్డి. బొమ్మగాని భాస్కర్, ఎర్రబెల్లి రాఘవరావు, జల్లం కుమారస్వామి. చిలువేరు కృష్ణమూర్తి, మాదాసు హరీష్, వీరమనేని యాకాంతరావు. అడ్డూరి రవీందర్రావు. కారు పోతుల శ్రీనివాస్. కమ్మగాని నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి దిశగా పనుల జాతర

- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కలెక్టర్ రాహుల్ శర్మ.



**చిట్యాల ఆగస్టు 22 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో వెంకట్రావుపల్లి గ్రామంలో రూ5 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, మండల కేంద్రంలో రూ 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు, మూడు లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో రూ12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణం, దూద్పల్లి గ్రామంలో 10 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. కొత్త పనులకు భూమి పూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గ్రామాలను నిర్వీర్యం చేసింది అన్నారు. ప్రతి ఇంటికి మౌలిక వసతులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ బాలకృష్ణ ,డిపిఓ శ్రీలత, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో షేక్ ఇమామ్ బాబా, ఎంపీడీవో జయశ్రీ ,ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,ఆగస్టు22(జనం సాక్షి) :** ప్రభుత్వ కేజీబీవీలో నాణ్యమైన విద్యతో పాటు మౌలికమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్రూమ్, వంటగది,డైనింగ్హాల్ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్,తాగునీరు,బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్,అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు,తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్,కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు ఆంజనేయ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లంపల్లి గ్రామ ప్రజలను ఆదుకోవాలి

- కలెక్టర్ సందర్శించి సమస్యలు పరిష్కరించాలి
- బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్



**కడెం, ఆగస్టు 22(జనం సాక్షి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కడెం మండలంలోనీ ఆల్లంపల్లి పరిసర గ్రామాలు అతలాకుతలమయ్యాయని, నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆల్లంపల్లి పంచాయతీని సందర్శించి, సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కడెం మండల బీజేపీ నాయకులతో కలిసి ఆల్లంపల్లి పంచాయతీనీ సందర్శించారు. రైతులతో కలిసి పంటలను పరిశీలించి,వర్షానికి కొట్టుకుపోయిన బ్రిడ్జిలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆల్లంపల్లి, పరిసర గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని,దీనికి తోడు భారీ వర్షాలు కురియడంతో గిరిజనం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఖరీఫ్ సీజన్ పంటలు ప్రారంభ సమయంలో వర్షాలతో వేసిన పంట కొట్టుకుపోయి, గిరిజన రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. అల్లంపల్లి , పరిసర గ్రామాల పరిధిలో భారీగా పంట నష్టం జరిగిందని,వెంటనే కలెక్టర్ ఆల్లంపల్లి, పరిసర గ్రామాలను సందర్శించి,నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అల్లం పల్లి గ్రామంలో కురిసిన వర్షాలకు గ్రామాలకు వేళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిలు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నాలుగు కిలోమీటర్లు నడవాల్సివస్తుందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిలకు మరమ్మతులు చేసి, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని రితేష్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు బీజేపీ కడెం మండల అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్, అల్లంపల్లి పంచాయతీ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలిన ఇంటిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు



**నల్లబెల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఎలగందుల లక్ష్మి అనే వృద్ధురాలి ఇంటి కోడలు పూర్తిగా దెబ్బతిని ఇల్లు నేలామట్టమైంది. విషయాన్ని తెలుసుకున్న రెవిన్యూ అధికారి ఆర్ఐ కార్తీక్ శుక్రవారం కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ దీనిపై వరంగల్ జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి నివేదికను సమర్పించినట్లు తెలిపారు.

## యూరియా కోసం బంధీ అయిన రైతులు



**చెన్నూర్ ఆగస్టు 22 (జనం సాక్షి) :** యూరియా కోసం వచ్చిన రైతులను గోదాంలోకి పంపించి, షట్టర్ వేసి తాళం పెట్టిన సంఘటన కలకలం రేపింది. యూరియా కోసం ఉదయం నుంచి క్యూలో నిలబడ్డ రైతులు గోదాంలోపల ఇరుక్కుపోయారని, నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించి, వారికి సరిపడా యూరియా అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి డా. జి వివేక్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్ ఆగస్టు 22 (జనం సాక్షి) :** చెన్నూర్ మండలంలో అభివృద్ధి పనులు, రైతు సమస్యలు పరి ష్కారం దిశగా రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి పర్యటించారు. సుందరశాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను పంట పొలాలను స్వయంగా పరిశీలించి, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి భరోసా ఇచ్చారు. వెంటనే నష్టపరిహారం కోసం సర్వే చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. అనంతరం లంబాడిపల్లి గ్రామంలో నిర్వహించిన పనుల జాతరలో పాల్గొని, ప్రజలతో కలసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

## యూరియా స్టాక్ను పరిశీలించిన కలెక్టర్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో కలెక్టర్ పలు మండలాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా శుక్రవారం తలమడుగు మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని, గోదాము లో ఉన్న యూరియా స్టాక్ ను పరిశీంచారు. గోదాములో ఉన్న యూరియా బస్తాల గురించి వ్యవసాయ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 ఆగస్టు 2025

# విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ

- రోల్ మోడల్‌గా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల
- మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 22 (జనం సాక్షి) :** విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ. 70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు.వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు.

### సింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్‌గా మారుస్తా..

త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హెూటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్టులో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

### రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలో ని వివిధ గ్రామాలలో రూ. 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, నాయకులు సతీష్ కుమార్, తాటిపల్లి రామిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 22 (జనంసాక్షి) :** విద్యార్థులు బాగా చదివి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆకాక్షించారు.శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీహెచ్ ఎస్ పదవతరగతి విద్యార్థులకు జరుగుతున్న బయో సైన్స్ సబ్జెక్టు ను డిజిటల్ భోధన పద్దతిలో విద్యార్థులతో కలిసి బెంచిపై కూర్చుని విన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి అదనపు తరగతులు నిర్వహించాలని, విద్యార్థులు మంచిగా చదివి,మంచిగా రాయటం ప్రాక్టీస్ చేసి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. భవిత కేంద్రం సందర్శించి సైగలతో అంకెలు,కలర్స్ మ్యాచింగ్‌లను విద్యార్థులతో చేపించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా సోని అనే లబ్దిదారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వారికి ఇసుక ఉచితంగా అందజేయాలని తహసీల్దార్‌ని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఎపిస్సీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈడిడి వివరాలు, ఇప్పటి వరకు ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ భవానిని అడిగారు. ఈడిడి క్యాలెండర్ ను పీహెచ్సీలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు.తహసీల్దార్ ప్రకాష్, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని,ఆయుష్ డాక్టర్ పార్థ సారధి,హెచ్ఎం కళారాణి, భవిత కేంద్రం ఇంచార్జి పద్మ, ఉపాధ్యాయులు,అధికారులు,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కులం సర్టిఫికెట్‌కు రూ. 5 వేలు లంచం

- ఆలూర్ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ నిర్వాకం
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు



**ఆర్మూర్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** అవసర నిమిత్తం కులం సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం కి వెళ్తే వేల రూపాయలు లంచంగా తీసుకున్నట్లు బాధితుడు తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి నేరుగా ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆలూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఉప్పు రణధీర్ తన కుమార్తె ఉన్నత చదువుల కోసం కులం సర్టిఫికెట్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. తహసిల్దార్ కార్యాలయం నుంచి కుల సర్టిఫికెట్ రావడంలో జాప్యం జరిగింది.దీంతో మాజీ జెడ్పిటిసి సభ్యుడు రణధీర్ కార్యాలయంలో విధులు నిర్వహించే వీఆర్ఏ రమేష్ ను సంప్రదించాడు. ఆయన కులం సర్టిఫికెట్ జారీ చేయడానికి అధికారికి రూ. 5 వేలు ఇస్తేనే పని జరుగుతుందని చెప్పారు.దీంతో మాజీ జెడ్పిటిసి సభ్యుడు రణధీర్ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌కు రూ.5 వేలు ఇచ్చాడు. ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి బాధితుడు రణధీర్ నేరుగా ఫిర్యాదు చేశారు.స్పందించిన జిల్లా కలెక్టర్ తహసిల్దార్, సిబ్బందికి నేరుగా ఆరా తీశాడు. కులం సర్టిఫికెట్ కోసం డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రమేష్ ను మందలించాడు. లంచంగా డబ్బులు తీసుకున్న వీఆర్ఏ రమేష్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు కలెక్టర్‌ని కోరాడు.

## హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు

- హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు
- ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :** త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్ కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల మన పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల విఐపీ ఘాట్ బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**పినపాక, ఆగస్టు 22 (జనం సాక్షి) :** పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పనుల జాతరలో భాగంగా పినపాక మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేశ్. వి. పాటిల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతారాంపురం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తాం

- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



**కామేపల్లి, ఆగస్టు 22 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వెల్లడించారు.శుక్రవారం మండలంలోని జగన్నాథ తండా గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్త లింగాల క్రాస్‌రోడ్‌లో మూడు లక్షల వ్యయంతో నిర్మించిన కోళ్ల ఫారం షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని తెలిపారు. లోటు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు,రైతుల వ్యవసాయ రుణాల మాఫీ, ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,పేదలు వైద్యం చేయించుకుంటే వారికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించి ఆదుకుంటున్నామని చెప్పారు.ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలను తీరుస్తుందని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అలాంటి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బావ్ సింగ్,గబ్రు నాయక్, కామేపల్లి,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు,కామేపల్లి సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, పత్తే అహ్మద్,మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య,దేవండ్ల రామకృష్ణ,ఆర్ గోపిరెడ్డి, ఇప్ప శ్రీనివాస్, మండల తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్ ఎస్సై సాయి కుమార్ వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :** జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్)కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు,పశువుల పాకలు, పౌల్ట్రీ,పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో వందశాతం అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం వంద రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఆర్డీఓ రత్న కళ్యాణి,ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమ సమయంలో ప్రతి ఊరు తిరిగా..

- ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం..
- మందుల సామేలు ఎమ్మెల్యే



**తుంగతుర్తి, ఆగస్టు 22 (జనం సాక్షి) :** ఉద్యమ సమయంలో తాను మందిల తిరిగి పేద ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసానని అందుకే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకోనున్న ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటానని తనకు నియోజకవర్గం లో ప్రజలు 51 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించారని తాను పేద ప్రజల కష్టాలను చూశానని వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని తాము ప్రభుత్వంలోకి రాగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు తాను రైతు బిడ్డని రైతుల కష్టాలు తనకు తెలుసునని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం రైతు రుణమాఫీ. రైతు భరోసా. మహిళల కోసం ఉచిత రవాణా. 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్తు. సన్ను వోట్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిందన్నారు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి 1700 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. తాను రోడ్లకు ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గంలో ఎక్కడైతే రోడ్లు అవసరం ఉందో అక్కడ రోడ్లు వేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేష్ కుమార్, పంచాయతీ రాజ్ డి ఈ లింగా నాయక్, హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, కార్యదర్శి రజిత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,మాజీ ఎంపిటిసి జిల్లా నాయకులు రేగటి రవి, గ్రామ మాజీ సర్పంచ్ జెసి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ మాడ్డీ నాగలక్ష్మి కృష్ణమూర్తి, పోడేటి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి, గుడి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు మానోతు వెంకన్న, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్,దాసరి శ్రీను,దాయం ఝాన్సీ రాజిరెడ్డి పచ్చిపాల సుమతి, రేగటి వెంకటేష్, కలకోట్ల మల్లేష్, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, తడకమల్ల పరుశురాం,ఆకారపు సైదులు,ఆకారపు ఎల్లయ్య, జటంగి వీర స్వాములు, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో భూ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు



**మిర్యాలగూడ, ఆగస్టు 22 (జనం సాక్షి) :** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ నందు.. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలోనీ భూ నిర్వాసిత బాధితులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి %మీజ% శంకర్ నాయక్ చేతుల మీదుగా 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల పట్ల సానుభూతితో ఉంటుందని వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు అందించే కృషి చేస్తుందని అని అన్నారు. అందులో భాగమే భూమి నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అండగా ఉండటమే తమ పార్టీ లక్ష్మణ్ పవర్ ప్లాంట్ లో నిర్మాణంలో మూడు కోల్పోయిన వారందరికీ ఉద్యోగాలు ఇప్పించడానికి కృషి చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణలు ప్రధాన భూమిక పోషించారని ఈ సందర్భంగా చెప్పారు. ఉద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించడంలో జరిగే పనులు సమావేశాలకు హాజరవుతూ వారు తరుపున వారికి కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటూ ఇప్పించటములో సహకరించిన జెన్కో అధికారులకు ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. 500 మందికి ఉద్యోగాలు ఇప్పించడం వలన తనకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు.




అనన్య పాండే హోస్ట్‌గా

# ‘ది స్టైల్ ఎడిట్’

● నలుగురికే అవకాశం!

**న్యూఢిల్లీ,జనంసాక్షి:**బాలీవుడ్ నటి అనన్య పాండే న్యూఢిల్లీలో నాలుగు గంటల ఫ్యాషన్ అండ్ గ్లో–అప్ సెషన్‌ను నిర్వహించనున్నారు. ‘ది స్టైల్ ఎడిట్’ పేరుతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో.. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్, హెయిర్‌స్టైలిస్ట్ ఆంచల్ మోర్వానీ, మేకప్ ఆర్టిస్ట్ రిద్ధిమా శర్మ, ఫోటోగ్రాఫర్ రాహుల్ ఝుంగియాని వంటి ఆమె ప్రొఫెషనల్ బృందం ఉంటుంది. ఈ సెషన్ న్యూఢిల్లీలోని ఎయిర్‌బీఎన్‌బీ ప్రాపర్టీలో జరుగుతుంది. దీనికోసం బుకింగ్స్ 2025 ఆగస్టు 21 నుంచి ప్రారంభమయ్యాయి.ది స్టైల్ ఎడిట్ కార్యక్రమంలో పాల్గొనాలకునేవారు.. ఆగస్టు 21, 2025న %ఘఅతీఎఅఎ.షశీఎ/ఘఖఅఘ%లో భారత కాలమానం ప్రకారం ఉదయం 11 గంటల తరువాత బుక్ చేసుకోవచ్చు. దీనికోసం డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే ఈ సెషన్‌కు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుంది. ఇందులో పాల్గొనేవారే.. ఢిల్లీకి రావడానికి, తిరిగి వెళ్ళడానికి అయ్యే మొత్తం ఖర్చులను భరించుకోవాల్సి ఉంటుంది.నేను క్యూరేట్ చేసి హోస్ట్ చేసిన “అనన్యస్ స్టైల్ ఎడిట్” ద్వారా నా గ్లిట్జ్.. గ్లామర్ ప్రపంచంలోకి అతిథులను స్వాగతించడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఒక నటిగా నా వ్యక్తిత్వంలో ఫ్యాషన్, సెల్ఫ్ ఎక్స్‌పీరియన్స్ చాలా ముఖ్యమైనవి. ఇవన్నీ అతిథులతో పంచుకోవడం చాలా ప్రత్యేకంగా ఉంటుంది. దీని కోసం నేను వేచి ఉన్నాను, అని అనన్య పాండే అన్నారు.జెన్ జెడ్ కల్చర్ ఐకాన్‌ను అనన్య పాండేతో కలిసి పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రపంచంలోని అత్యంత ఆసక్తికరమైన వ్యక్తులు హోస్ట్ చేసిన అసాధారణ అనుభవాలను దీని ద్వారా అందిస్తున్నాము. దీనికి అనన్య స్టైల్ ఎడిట్ ఒక ఉదాహరణ. ఈ సెషన్‌లో పాల్గొనేవారు మరపురాని అనుభవాలను పొందవచ్చు అని ఇండియా అండ్ ఆగ్నేయాసియా ఎయిర్‌బీఎన్‌బీ హెడ్ అమన్‌ప్రీత్ బజాజ్ అన్నారు.



# ఏఐలో ఆధిపత్యం కోసం ఎగబడుతున్నారు!

**వాషింగ్టన్,జనంసాక్షి:**ఏఐ(కృత్రిమ మేధ) గాడ్‌ఫాదర్‌గా పేరొందిన జెఫ్రీ హింటన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పట్ల టెక్ పరిశ్రమ అనుసరిస్తున్న విధానంపై విమర్శలు చేశారు. నైతిక దూరదృష్టి లేకపోవడం, నియంత్రణలేని కృత్రిమ మేధ అభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో ఆందోళన వ్యక్తం చేశారు.హింటన్ ఇటీవల ఫార్చ్యూన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కంపెనీల సాంకేతిక ఆధిపత్యం కొనసాగుతున్న తరుణంలో దీర్ఘకాలిక శ్రేయస్సు మసకబారుతుందని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానానికి శక్తినిచ్చే ఏఐ అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిన హింటన్, ప్రస్తుతం టెక్ కంపెనీలు మరింత శక్తివంతమైన ఏఐ మోడళ్లను నిర్మించడానికి పోటీ పడుతున్నాయని తెలిపారు. ఆ సమయంలో భవిష్యత్తులో నెలకొనే విస్తృత ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నైతికంగా ఏఐ అభివృద్ధి పట్ల నిబద్ధత కంటే ప్రధానంగా పోటీ ఒత్తిళ్లు, స్వల్పకాలిక లాభాలే కీలకం అవుతున్నట్లు చెప్పారు.మానవ విలువలకు



అనుగుణంగా ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా సూపర్ ఇంటెలిజెన్స్ ఏఐ వ్యవస్థలను మోహరిస్తే వినాశకరమైన పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఏఐ వల్ల తప్పుడు సమాచారం, ఉద్యోగాలు కోల్పోవడం, గోప్యతా ఉల్లంఘనలు.. వంటి ప్రమాదాల కన్నా మానవులను డామినేట్ చేసే వ్యవస్థల వల్ల మరింత నష్టం కలుగుతుందన్నారు.

**నైతిక ఫ్రేమ్‌వర్క్..**

కృత్రిమ మేధ అభివృద్ధిలో బలమైన నైతిక చట్రం(మోరల్ ఫ్రేమ్‌వర్క్) లేదని హింటన్ అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమూనాలను పెంచడానికి, వినియోగదారుల డేటాను మానిటైజ్ చేయడానికి బిలియన్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నప్పటికీ కొన్ని కంపెనీలు మాత్రం ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజీఐ) అస్తిత్వ ప్రమాదాలపై దృష్టి పెడుతున్నాయని పేర్కొన్నారు. ఏదేమైనా కృత్రిమ మేధ అభివృద్ధికి నైతిక ప్రమాణాలు చాలా అవసరం అని చెప్పారు. నిర్దిష్ట ఫ్రేమ్‌వర్క్‌లను తయారు చేయడానికి ప్రపంచ సహకారం కావాలని పిలుపునిచ్చారు. వ్యవస్థల మధ్య ఒప్పందాలు, పర్యవేక్షణ, నైతిక ప్రమాణాలు అవసరమన్నారు. ఏఐ పరిశోధకులు, భద్రత, పారదర్శకత, దీర్ఘకాలిక ఆలోచనలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు.

## చేతిరాతకు ‘ఏఐ’ పవర్.. హైదరాబాద్ కంపెనీ సృష్టి




**హైదరాబాద్,జనంసాక్షి:**టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, పుస్తకాలన్నీ డిజిటలైజ్ అయిపోతున్నా ఇప్పటికీ చాలా మంది పెన్నూ పేపర్ ఉపయోగించి చేత్తో రాయడాన్ని ఇష్టపడుతుంటారు.అలాంటి వారి కోసమే కాగితాన్ని డిజిటల్‌తో కలిపే ఏఐ స్మార్ట్ నోట్‌బుక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్.టెకీ నుంచి ఎంట్రప్రెన్యూర్‌గా మారిన సుమన్ బాలబొమ్మ అభివృద్ధి చేసిన రీనోట్ ఏఐ నోట్‌బుక్ దేశంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత నోట్‌బుక్‌గా గుర్తింపు పొందింది. ఇది సాధారణ కాగితపై రాయడం అనుభూతిని అందిస్తూ, ఆ చేతిరాతను డిజిటల్ టెక్స్ట్‌గా మార్చే ప్రత్యేకమైన సాంకేతికతను కలిగి ఉంది.ఈ నోట్‌బుక్‌లో నీటికి తడిసిపోని, చిరిగిపోని, రీ యూజబుల్ పేజీలు ఉంటాయి. పైలట్ ఫ్రిక్సియాన్ పెన్నుతో వీటిన రాసిన నోట్స్‌ను తుడిచేయవచ్చు. రీనోట్ ఏఐ మొబైల్ యాప్ ద్వారా చేతిరాతను డిజిటల్ టెక్స్ట్‌గా మార్చడం, సారాంశాలు తయారు చేయడం, తెలుగు సహా అనేక భాషల్లో అనువాదం, వాయిస్ ఆధారిత శోధన, చిత్రంగా మార్చే స్కెచ్‌లు వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వ టీ–హబ్ ప్రోత్సాహంతో ఏర్పాటైన ఈ స్టార్టప్ జీఐటెక్స్ దుబాయ్, ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో, గల్ఫ్ వరల్డ్ ఎక్స్‌పో న్యూఢిల్లీ వంటి అంతర్జాతీయ ప్రదర్శనల్లో తమ రీనోట్ ఏఐ నోట్‌బుక్‌ను ప్రదర్శించింది. మైటీ, గూగుల్ వంటి సంస్థలు ఈ యాప్‌ను భారతదేశం లోని టాప్ 100 మొబైల్ యాప్స్ లో ఒకటిగా గుర్తించాయి.వ్యక్తిగత అనుభవాల నుంచి ప్రేరణతో ఈ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టిన సుమన్ బాలబొమ్మ.. “చేతిరాతలో ఉన్న ఫోకస్, జ్ఞాపక శక్తిని కోల్పోకుండా, డిజిటల్ సౌలభ్యాన్ని కలిపే ప్రయత్నమే రీనోట్” అని చెబుతున్నారు. ఇలాంటి ఏఐ నోట్‌బుక్‌ను ‘ఎక్స్‌నోట్’ అనే అమెరికా సంస్థ కూడా రూపొందించింది.

# 9కే గోల్డ్ గురించి తెలుసా?


న్యూఢిల్లీ,జనంసాక్షి:బంగారం అంటేనే అందరికీ 24 క్యారెట్స్, 22 క్యారెట్స్ లేదా 18 క్యారెట్స్ మాత్రమే గుర్తొస్తాయి. కానీ 9%ఖ% లేదా 9 క్యారెట్ గోల్డ్ ఒకటి ఉందని, దీని ధర చాలా తక్కువ ఉంటుందని బహుశా చాలా మందికి తెలియకపోవచ్చు. ఈ కథనంలో 9 క్యారెట్స్ గోల్డ్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.బంగారం పట్ల భారతీయులకు మక్కువ ఎక్కువ, అయితే 24 క్యారెట్స్ లేదా 22 క్యారెట్స్ గోల్డ్ కొనాలంటే చాలా డబ్బు వెచ్చించాలి. కానీ 9 క్యారెట్స్ గోల్డ్ కొనాలంటే మాత్రం అంత ఎక్కువ డబ్బు వెచ్చించాల్సిన అవసరం లేదు. అంతే కాకుండా ఈ 9 క్యారెట్స్ బంగారానికి కూడా హాల్‌మార్కింగ్ ఉండాలని.. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ స్పష్టం చేసింది.2025 ఆగస్టు నాటికి హాల్‌మార్క్ ప్యూరిటీల జాబితాలో 14 క్యారెట్స్, 18 క్యారెట్స్, 20 క్యారెట్స్, 22 క్యారెట్స్, 23 క్యారెట్స్, 24 క్యారెట్స్ మాత్రమే ఉండేవి. ఇటీవల 9 క్యారెట్స్ గోల్డ్ కూడా జాబితాలో చేరింది. 24 క్యారెట్స్ బంగారం అనేది.. 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం అన్నమాట. అంటే ఇందులో దాదాపుగా ఇతర లోహాలు ఉండవు. అయితే 9 క్యారెట్స్ బంగారంలో 37.5 శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. మిగిలిన 62.5 శాతం.. రాగి, వెండి లేదా జింక్ వంటి మిశ్రమ లోహాలతో కూడి ఉంటుంది. అధిక క్యారెట్ల బంగారం ధర చాలా ఎక్కువ. కాబట్టి ఎక్కువ మంది వినియోగదారులు.. ముఖ్యంగా యువకులు లేదా గ్రామీణ ప్రజలు దీనికోసం అంత డబ్బు కేటాయించలేరు. అలాంటి వారు ఈ 9 క్యారెట్స్ గోల్డ్ కొనడానికి ఇష్టపడతారు. దీనికి హాల్‌మార్క్ కూడా ఉండటం వల్ల ఎలాంటి మోసాలకు గురికాకుండా ఉంటారు.ఒక గ్రామ్ 24 క్యారెట్స్ బంగారం ధర రూ. 10,000 కంటే ఎక్కువ. దీన్నిబట్టి చూస్తే.. 10 గ్రాముల కోసం రూ. లక్ష కంటే ఎక్కువ కేటాయించాలి. అయితే ఒక గ్రామ్ 9 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 3,700 ఉంటుంది. ఈ బంగారాన్ని 10 గ్రాములు కొనాలంటే రూ. 37,000 పెట్టుబడి సరిపోతుంది.



# భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

**న్యూఢిల్లీ,జనంసాక్షి:**శుక్రవారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లో.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 693.86 పాయింట్లు లేదా 0.85 శాతం నష్టంతో 81,306.85 వద్ద, నిఫ్టీ 213.65 పాయింట్లు లేదా 0.85 శాతం నష్టంతో 24,870.10 వద్ద నిలిచాయి.కన్సాలిడేటెడ్ కన్స్ట్రక్షన్ కన్సార్టియం, చెంబాండ్ కెమికల్స్ లిమిటెడ్, ఏజెడ్ఎమ్ఓ లిమిటెడ్, ఫోసెకో ఇండియా, అపోలో మైక్రో సిస్టమ్స్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. శంకర బిల్డింగ్ ప్రొడక్ట్స్, వండర్ ఎలక్ట్రికల్స్, ఫోర్స్ మోటార్స్, వింటా ల్యాబ్స్, డెవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి సంస్థలు నష్టాలను చవిచూశాయి.






## ఆన్‌లైన్‌బెట్టింగ్‌లో ఇన్వెస్ట్ చేసినవారి పరిస్థితి

# అధోగతి!

**న్యూఢిల్లీ,జనంసాక్షి:**రియల్ మనీ గేమ్‌లను భారత ప్రభుత్వం నిషేధించడంతో ఆయా కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన వెంచర్ క్యాపిటల్ (వీసీ), ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు నష్టపోతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో దేశంలో ప్రముఖంగా ఉన్న డ్రీమ్ 11, నజారా టెక్నాలజీస్, జూపీ, మొబైల్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్), గేమ్స్ 24ఞ7 వంటి సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి దాదాపు 2.4 బిలియన్ డాలర్లను సమీకరించాయి. అందుకు టైగర్ గ్లోబల్, కలారి క్యాపిటల్, బేస్ పార్ట్‌నర్స్ వంటి సంస్థలు ప్రధాన పెట్టుబడిదారులుగా ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో వీటికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌ను నిషేధిస్తూ తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు 2025కు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.ముఖ్యంగా డ్రీమ్ 11 భారతదేశపు అతిపెద్ద ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్‌ల్లో ఒకటిగా నిలుస్తుంది. ఇది 2014 నుంచి 1.6 బిలియన్ డాలర్లకు పైగా నిధులను ఆకర్షించింది. టెన్సెంట్, కలారి క్యాపిటల్, ఆల్ఫా వేవ్ గ్లోబల్ వంటి ఇన్వెస్టర్లు ఈ కంపెనీలో భారీగా పెట్టుబడి పెట్టాయి. ఒక్క కలారి క్యాపిటల్ మాత్రమే 100 మిలియన్ డాలర్లకు పైగా ఇన్వెస్ట్ చేసింది. వీసీలు, పీఈలు వేగంగా విస్తరిస్తున్న ఈ రంగాన్ని అధిక వృద్ధి అవకాశం భావించాయి. అయితే రియల్ మనీ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ పెట్టుబడుల విలువను దెబ్బతీస్తుందని, ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు.రియల్ మనీ గేమింగ్‌పై నిషేధం విధించడంపై ఇండస్ట్రీ పెద్దల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డ్రీమ్ 11 పాలసీ




కమ్యూనికేషన్స్ మాజీ వైస్ ప్రెసిడెంట్ స్మృతి సింగ్ చంద్ర లింక్డ్‌ఇన్‌లో తన ఆందోళనలను వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి, గేమింగ్ రంగం సృష్టించిన గణనీయమైన విలువకు మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని ఎత్తిచూపారు. ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం నైపుణ్య క్రీడలకు రాజ్యాంగ రక్షణ ఉన్నప్పటికీ కొత్త ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు డ్రీమ్ 11 వంటి వేదికలను నేరంగా పరిగణిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ పరిశ్రమ సృష్టించిన విలువను ప్రభుత్వం విస్మరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2025 నాటికి భారత ఫాంటసీ స్పోర్ట్స్ మార్కెట్ విలువ 1.82 బిలియన్ డాలర్లు కాగా, 2030 నాటికి 5.05 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

# కాస్త తగ్గిన పుతిన్

● ట్రంప్, జెలెన్‌స్కీ ‘నో’ కామెంట్స్

**జనంసాక్షి:**నాలుగేళ్ల తర్వాత అలస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు భేటీ అయ్యారు. ఉక్రెయిన్ శాంతి చర్చల్లో భాగంగానే ఈ సమావేశం జరిగిందన్నది తెలిసిందే.అయితే ఆ మీటింగ్ సారాంశమేమీ ఇప్పటిదాకా బయటకు రాలేదు. ఆగస్టు 15వ తేదీన మూడు గంటలపాటు రహస్య మంతనాలు చేసిన ఈ ఇరుదేశాల నేతలు.. సంయుక్త మీడియా సమావేశంలో తాము చెప్పాలనున్నది చెప్పి తలోదారి వెళ్లిపోయారు. దీంతో భేటీ సంతృప్తికరంగా జరగలేదనే విశ్లేషణలు నడిచాయి. అయితే తాజాగా ఆ భేటీలో ఉక్రెయిన్‌కు పుతిన్ చేస్తున్న(అలస్కాలో చేసిన) డిమాండ్లు ఏంటో ప్రస్తావిస్తూ రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. రష్యా అధ్యక్ష కార్యాలయం ‘క్రెమ్లిన్’ వర్గాలు వెల్లడించిన ఆ డిమాండ్లను పరిశీలిస్తే..డోన్బాస్ ప్రాంతాన్ని పూర్తిగా అప్పగించడం. నాటోలో చేరాలనే ఆలోచనను పక్కనపెట్టేయడం. పశ్చిమ బలగాల మోహరింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదు

**ఉక్రెయిన్‌పై ఒత్తిడి తగ్గించిన పుతిన్?**

వాస్తవానికి ఈ మూడు పాత డిమాండ్లే! మరి కొత్తగా పుతిన్ ఏం చెబుతున్నారంటే.. 2024 జూన్‌లో ఉక్రెయిన్‌కు పెట్టిన కఠినమైన భూభాగాల డిమాండ్లను కొంత మేర తగ్గించినట్లు రష్యా వర్గాలు అంటున్నాయి. పాత డిమాండ్లను పరిశీలిస్తే.. డోనెత్స్క్ లుహాన్స్క్, ఖెర్సన్, జపోరిజ్జియా ప్రాంతాలను పూర్తిగా రష్యాకు అప్పగించాలి. నాటో సభ్యత్వాన్ని త్యజించాలి. పశ్చిమ దేశాల బలగాలు ఉక్రెయిన్‌లో మోహరించకూడదు. కొత్త ప్రతిపాదనల్లో.. ఉక్రెయిన్ డోన్బాస్‌లో తన నియంత్రణలో ఉన్న భాగాల నుంచి పూర్తిగా వెనక్కి తగ్గాలి. రష్యా జపోరిజ్జియా, ఖెర్సన్ ప్రాంతాల్లో ప్రస్తుత యుద్ధ రేఖలను నిలిపివేస్తుంది. ఖార్కివ్, సుమీ, డ్నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాల్లో రష్యా ఆక్రమించిన చిన్న భాగాలను తిరిగి అప్పగించేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం.. డోన్బాస్‌లో 88%, జపోరిజ్జియా, ఖెర్సన్‌లో 73% రష్యా నియంత్రణలో ఉంది. అయితే.. నాటో విస్తరణపై నిషేధం, ఉక్రెయిన్ సైన్యంపై పరిమితులు, పశ్చిమ శాంతి బలగాల మోహరింపు నిషేధం వంటి పాత డిమాండ్లు మాత్రం కొనసాగుతున్నాయి. అదే సమయంలో.. 2022 ఇస్తాంబుల్ ఒప్పందాలను పునరుద్ధరించే అవకాశం కూడా పరిశీలనలో ఉంది. ఇందులో ఐరాస భద్రతా మండలి నుంచి ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు పొందే ప్రతిపాదన ఉంది.ఈ ప్రతిపాదనపై ఉక్రెయిన్ విదేశాంగ శాఖ ఇంకా స్పందించలేదు. గతంలో ఈ డిమాండ్లను “సరెండర్”



(లొంగిపోవడం)గా అభివర్ణించిన తెలిసిందే. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ, రష్యా ప్రతిపాదించిన శాంతి ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వెనక్కి తగ్గే ఆలోచనను పూర్తిగా తిరస్కరించారు.డోనెత్స్క్, లుహాన్స్క్ కలిపిన డోన్బాస్ ప్రాంతం ఉక్రెయిన్‌కు రక్షణ కోటగా పనిచేస్తుందని జెలెన్స్కీ మొదటి నుంచి చెబుతున్నారు. ”తూర్పు ప్రాంతాల నుంచి వెనక్కి తగ్గడం అంటే దేశం ఉనికి కోల్పోవడం” అని అంటున్నారాయాన. ”ఇది మా శక్తివంతమైన రక్షణ రేఖల అంశం” అని కుండబద్దలు కొట్టారు. ఇక.. నాటో సభ్యత్వం.. రాజ్యాంగబద్ధ లక్ష్యమని చెప్పారు. పైగా దీనిని ఉక్రెయిన్‌కు భద్రతా హామీగా భావిస్తున్నారు. నాటో సభ్యత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు రష్యాకు లేదు అని జెలెన్స్కీ స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. వైట్ హౌస్, నాటో రష్యా కొత్త ప్రతిపాదనలపై ఇప్పటివరకైతే స్పందించలేదు.అలాస్కాలోని అంకరేజ్ నగరంలో జరిగిన అమెరికా–రష్యా అధ్యక్షులు భేటీ తర్వాత శాంతికి ఉత్తమ అవకాశాలు ఏర్పడినట్లు క్రెమ్లిన్ వర్గాలు అంటున్నాయి. అయితే.. డోన్బాస్ నుంచి ఉక్రెయిన్ వెనక్కి తగ్గడం రాజకీయంగా, వ్యూహపరంగా అసాధ్యమైన విషయని పరిశీలకులు అంటున్నారు. రెండు పక్షాలకు అంగీకారయోగ్యంగా లేని షరతులతో శాంతి ప్రతిపాదనలు చేయడం.. ట్రంప్‌కు షో మాత్రమే కావొచ్చని అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ డోన్బాస్‌ను అప్పగించేందుకు సిద్ధంగా ఉందా? అనే అంశంపై రష్యాకు స్పష్టత లేదు.అమెరికా రష్యా ఆక్రమించిన భూభాగాలను గుర్తిస్తుందా? అనే ప్రశ్న కూడా ఇంకా పరిష్కారమవ్వలేదు.జెలెన్స్కీ అధికార బాధ్యతపై పుతిన్ సందేహాలు వ్యక్తం చేశారు, కానీ కీవ్ ఆయనను చట్టబద్ధమైన అధ్యక్షుడిగా పేర్కొంటోంది. ఉక్రెయిన్ యుద్ధం ముగించి.. తానొక శాంతి కాముకుడిననే విషయం ప్రపంచానికి చాటి చెప్పాలని ట్రంప్ ఉవ్విళ్లూరుతున్నారు. ఇప్పటికే పుతిన్, జెలెన్స్కీలతో విడిగా భేటీ అయిన ఆయన.. రష్యా–ఉక్రెయిన్–అమెరికా త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నారు.

అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే..

## ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు: అమిత్ షా

**తిరువనంతపురం(జనంసాక్షి):**తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు.“జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి”అని అమిత్ షా అన్నారు.

## ‘తమ్ముడూ’.. ఆ ద్రోహులతో జాగ్రత్త!

**పాట్నా,జనంసాక్షి:**తమ్ముడూ ఆ ద్రోహులతో జాగ్రత్త అంటూ రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ తన తమ్ముడు తేజశ్వి యాదవ్‌కు సలహా ఇచ్చారు.ఆ ద్రోహులకు హెచ్చరికలు జారీ చేశారు.తేజ్ ప్రతాప్ ఇటీవల ఫేస్‌బుక్‌లో ఒక పోస్టు



ప్రత్యక్షమైంది.ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో దానిలో ఉంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు.ఇది కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో తేజ్ ప్రతాప్ తన కుటుంబ గౌరవాన్ని మంట గలుపుతున్నారని లాలూ ప్రసాద్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించారు.ఈ క్రమంలో తండ్రి తీసుకున్న నిర్ణయంపై తేజ ప్రతాప్ స్పందిస్తూ.. తనపై రాజకీయంగా, వ్యక్తిగతంగా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సమాజంలో పేరు ప్రతిష్టలున్న ఐదు కుటుంబాలు ఈ కుట్రకు పాల్పడుతున్నాయి.త్వరలో వారి వివరాలను బహిర్గతం చేస్తాను’ అని తేజ్ ప్రతాప్ ప్రకటించారు.ఓ ఐదు కుటుంబాలు గత పదేళ్లుగా నా రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలని పెద్ద ఎత్తున కుట్ర చేశాయి. నేను ఏ తప్పూ చేయలేదు. ఎవరిమీద ఎలాంటి కుట్రలకు పాల్పడలేదు. కానీ, ఈ ఐదు కుటుంబాలు వ్యక్తిగత, రాజకీయ జీవితాన్ని నాశనం చేశాయని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం టీమ్ తేజ్‌ప్రతాప్‌యాదవ్ పేరుతో తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.అదే సమయంలో తనపై రాజకీయ కుట్ర చేస్తున్న వారిని జైచంద్(ద్రోహులు)గా పేర్కొంటూ వారిని టార్గెట్ చేస్తున్నారు.అదే సమయంలో తన తమ్ముడు తేజశ్వి యాదవ్‌కి కూడా ఆ కుట్రదారుల నుంచి దూరంగా ఉండాలని హెచ్చరించారు.కాగా, తేజ ప్రతాప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఆ ఐదు కుటుంబాలు ఎవవో, ఆయన ఎలాంటి ఆధారాలు చూపించబోతున్నారో అన్నది ఆసక్తిగా మారింది.

## మా మంచి జడ్జి కన్నుమూత


**నవ్వుతూ, నవ్విస్తూ, ఆలోచింపజేసిన దయామయ జడ్జి ఫ్రాంక్ కాప్రియో**



ప్రోవిడెన్స్(అమెరికా): కోర్టుహాల్ అనగానే ఎంతటి సీనియర్ న్యాయవాదికి అయినా జడ్జి అంటే ఒకింత భయం, అమిత గౌరవం.ఏ మాట తూలితే ఎక్కడ కోర్టు ధిక్కారం ఉత్తర్వులు, శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుందోన్న భయం. ఇక నిందితుల సంగతి చెప్పనక్కర్లేదు. వంగి వంగి దణ్ణాలు పెడుతూ మమ్మల్ని క్షమించండి జడ్జి గారూ అనే సన్నివేశాలూ ఇప్పటికీ కొన్ని జిల్లా కోర్టుల్లో కన్పిస్తాయి. ఆ ఘటనలకూ పూర్తి అతీతంగా అమెరికాలో ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో, ఎంతో సరదాగా, మరెంతో హాస్యం జోడించి తీర్పులు చెప్పే న్యాయమూర్తిగా పేరుతెచ్చుకున్న కురువృద్ధుడు, జడ్జి ఫ్రాంక్ కాప్రియో తుదిశ్వాస విడిచారు. తనదైన వాక్‌చాతుర్యం, అపార న్యాయశాస్త్ర అనుభవంతో న్యాయకో విదుడిగా, ప్రజారంజక తీర్పులకు చిరునామాగా మారిన జడ్జి ఫ్రాంక్ 88 ఏళ్ల వయసులో బుధవారం పాంక్రియాటిక్ క్యాన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారని ఆయన అధికారిక సోషల్‌మీడియా ఖాతాలో ఒక ప్రకటన ద్వారా స్పష్టమైంది. అమెరికాలోని రోడ్‌ఐలాండ్ రాష్ట్రంలోని ప్రోవిడెన్స్ సిటీలో చీఫ్ మున్సిపల్ జడ్జిగా చాన్నాళ్లు పనిచేసి రిటైర్ అయినఫ్రాంక్ ఆ తర్వాత అచ్చం కోర్టుహాల్ సెటప్‌లో పలు కేసుల వాదోపవాదనల ఎపిసోడ్‌లు చేసి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈయన చేసిన వీడియోలు యూట్యూబ్‌లో ఏకంగా 100 కోట్ల వీక్షణలు దాటాయంటే ఆయన ఎంత హృద్యంగా, సుతిమెత్తగా, సూటిగా తీర్పులు చెప్తారో అర్థంచేసుకోవచ్చు. శిక్షను ఎదుర్కొంటున్న నిందితులతోపాటు నిందితుల కుటుంబసభ్యులతోనూ నేరుగా సహానుభూతితో మాట్లాడి కేసుకు సరైన న్యాయం చేస్తూ తీర్పు చెప్పే విధానం కోట్లాది మందిని మెప్పించింది. చిన్నచిన్న తప్పులు చేసి నిందితులుగా ముద్రపడిన వ్యక్తులను సున్నితంగా, నవ్వుతూ మందలిస్తూ కేసులు కొట్టేసిన సందర్భాలు కోకొల్లలు.ఈయన చీఫ్ మున్సిపల్‌జడ్జిగా 1985 నుంచి రిటైర్ అయ్యేదాకా అంటే 2023ఏడాదిదాకా ఏకంగా 40 ఏళ్లపాట సేవలందించారు. చిన్నపాటి తప్పిదాలు చేసిన మీ తల్లిదండ్రులకు ఎలాంటి శిక్ష విధించాలో నువ్వే చెప్పు అంటూ వాళ్ల చిన్నారులకే ధర్మాసనం వద్దకు పిలిపించి వారితోనే తీర్పులు చదివించిన సందర్భాలూ ఉన్నాయి. ఎంతో దయతో తీర్పులు చెప్పే జడ్జిగా ఆయన పేరు మార్మోగిపోయింది. 2018 నుంచి 2020 ఏడాదిదాకా ‘కాట్ ఇన్ ప్రోవిడెన్స్’ పేరుతో ఆయన కోర్టు సీన్లతో టీవీ సిరీస్ చేశారు.



పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతో ఢీ అంటే ఢీ అని కేసులతో జైలుకెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన పిదప తన సొంత పార్టీ ఎమ్మెల్యే పర్యటనలో ముందస్తు అరెస్ట్ కావడం పార్టీలో గ్రూపు రాజకీయాలను బహిర్గతం చేస్తుంది. దీనికి తోడు ఎస్సై బదిలీ జరగనున్నట్లు జరుగుతున్న ప్రచారం క్రమంలో ఎమ్మెల్యేకు ఆ నాయకుడి మధ్య బేధాబిప్రాయాలు రావడంతో ఎమ్మెల్యే పర్యటనలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్టు చేశారు.



# బోయినపల్లిలో గ్రూపు రాజకీయాలు

**ఎమ్మెల్యే సత్యం పర్యటనలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముందస్తు అరెస్ట్**

## ఎస్సై బదిలీ జరగనున్న క్రమంలో ఇద్దరి మధ్య విభేదాలు!

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/బోయినపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లిలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతో ఢీకొట్టి, కేసులతో జైలుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకుడు కూస రవీందర్, ప్రస్తుతం అధికారంలో ఉన్న తన సొంత పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్ట్‌కు గురయ్యారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన ఈ సంఘటన పార్టీలో గ్రూపు రాజకీయాలను బయటపెట్టింది.
శుక్రవారం బోయినపల్లిలో సీసీ రహదారి ప్రారంభోత్సవం, స్తంభంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. ఈ పర్యటనలో నీలోజిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్‌ను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బోయినపల్లి గ్రామ శివారులో ఆపి, వేములవాడ, నంది కమాన్, నాంపల్లి వరకు రవీందర్ వాహనంతో పోలీస్ వాహనం వెనక్కి తిప్పారు. ఈ సంఘటనకు కారణం ఎమ్మెల్యేకు, కూస రవీందర్‌కు మధ్య భేదాభిప్రాయాలని, బోయినపల్లి ఎస్సైపై వచ్చిన ఆరోపణలు, ఆయన బదిలీ లేదా లీవ్‌కు సంబంధించిన ప్రచారం అని తెలుస్తోంది. గతంలో జరిగిన ఒక దాడి సంఘటనలో పలువురిపై కేసులు నమోదు కావడం, రవీందర్‌ను దీనికి కారణంగా చూపుతూ ఎమ్మెల్యే వద్ద ఫిర్యాదులు చేయడంతో ఈ అరెస్ట్ జరిగినట్లు సమాచారం. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.
రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్ పార్టీలో తన అరెస్ట్‌కు గల కారణాలను తర్వాత వెల్లడిస్తానని, ఇది పార్టీలోని విభేదాలను సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. రెండు రోజుల్లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం ఉప్పర మల్యాల నుంచి మధురానగర్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రులు పాల్గొంటారు. అయితే, ఈ సమయంలో కీలక నేతగా ఉన్న రవీందర్ అరెస్ట్, ఎమ్మెల్యేకు, ఆయనకు మధ్య విభేదాలు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ అంతర్గత వివాదాలు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ పర్యటనకు ముందు రచ్చకెక్కడం కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనుల జాతర

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి) :**
కామారెడ్డి జిల్లా మాచరెడ్డి, పాల్వంచ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. సర్దాపూర్ తండాలో 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, నెమలిగుట్ట తండాలో 12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, మద్రి తండా, గుంటి తండా, వడ్డెర కాలనీలో ఒక్కొక్కటి 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనాలు, వెనుక తండాలో 12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, పాల్వంచ మండలం వాడి గ్రామంలో 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభం, ఆహార భద్రత కార్డుల పంపిణీ కూడా చేశారు.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గ్రామాల్లో పర్యటిస్తే ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు మనోవేదనకు గురయ్యారని, సమస్యలు చెప్పుకోవడానికి నాయకులు గ్రామాల్లోకి రాకపోవడం, ఫిర్యాదు చేస్తే బెదిరింపులు ఎదుర్కొన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు, ఇల్లు కూడా పేదలకు అందలేదని, కానీ ఆ పార్టీ నాయకులు లక్షాధికారులయ్యారని ఎద్దేవా చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ కలలను సాకారం చేస్తూ ప్రతి నిరుపేదలకు



ఇల్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా, రైతు భీమా, సకాలంలో ఎరువుల సరఫరా, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్, నిరుపేదలకు సన్న బియ్యం, మహిళా సంఘాలకు నిధులు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సహాయం అందిస్తున్నామని వివరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగరావు, పల్లె రమేష్ గౌడ్, గణేష్ నాయక్, బ్రహ్మానందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సుతారి రమేష్, ఇంద్ర సేనా రెడ్డి, స్వామి, నరసింహారెడ్డి, రాజు నాయక్, కొమురయ్య, రమేష్, లక్ష్మీరాజ్యం, చంద్ర నాయక్, దేవి సింగ్, రాము పాల్గొన్నారు.

## దూరవిద్య పీజీ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే అన్ని పీజీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

# మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలి

**లేనిచో చర్యలు తీసుకోబడును : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు.. ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సిఎమ్ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం ఖరీఫ్ 2024-25నకు సంబధించి 12 సెప్టెంబర్ 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సిఎమ్ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్థిత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సిఎంఆర్ పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారంలోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్, డి సిఎస్ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ తరలింపును అరికట్టాలి

**బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పెద్దపల్లి బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. మంథనిలో రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి యూరియా సమస్యలను గురించి చెప్పడం జరిగింది. రైతన్నలు రోజంతా లైన్లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియా కూడా అందించనటువంటి దౌర్భాగ్యకరమైన స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్ కు తగ్గట్టుగా సప్లై చేస్తా ఉంటే తెలంగాణలో మాత్రం యూరియా అడ్డదారి పడుతుందని చిన్న, సన్నకారు రైతుల పొలాలు ఎండబెడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం తరహా లోనే యూరియా కోసం రైతన్నలు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఈ కాంగ్రెస్ హయాంలో పునారావృతం అవుతున్నాయని వాపోయారు. అధికారులు మాత్రం ఇంత జరుగుతున్నా రైతులకు యూరియా సరిపడా అందిస్తున్నామని అబద్ధాలుచెప్పడం నిజంగా హాస్యా స్పదంగా ఉందని ఉన్నారు. వెంటనే అక్రమ యూరియా సరఫరాలు ఆపేసి చిన్న సన్న కారు రైతన్నలకు వ్యవసాయానికి ఎంత యూరియో అవసరమో అంత యూరియా ఎలాంటి కోతలు లేకుండా సప్లై చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో రానున్న కాలంలో వ్యవసాయ సంబంధిత కార్యాలయాలను మరియు వ్యవసాయ సహకార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పార్టీ సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ ఆ ఇంటి మల్లేష్ బూడిద తిరుపతి కోరబోయిన మల్లికార్జున్ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్ పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు దూడపాక రోజా మాచిడి శ్రీధర్ పట్టణ కోశాధికారి వోడ్నాల శ్రీనివాస్ మరియు నాయకులు వోజ్జల మురళీకృష్ణ గుడ్ల గురువేష్ తదితరులు పాల్గొనడం జరిగింది



# అడవి కుక్కల దాడిలో 25 గొర్రెల మృతి

**మేడిపెల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా భీమారం మండల్ గోవిందారం గ్రామానికి చెందిన దేశవేని గంగారం తండ్రి రాజం అనే గొర్రెల కాపరికి సంబంధించిన 25 గొర్రెల ను గోవిందారం ఫారెస్ట్‌లో నీలజల సమీపంలో అడవి కుక్కలు వేటాడి చంపినవని గొర్రెల కాపరి తన ఆవేదన ని వ్యక్తం చేసాడు. ఈ ఘటనతో తీవ్రంగా నష్టపోయిన గంగారం, ప్రభుత్వం తమను ఆదుకుని నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే వెటర్నరీ డాక్టర్ వెన్నెల శ్రీనివాస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుబ్బారావు, మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజేశం సంఘటన స్థలానికి చేరుకుని గొర్రెలకు పోస్ట్‌మార్టం నిర్వహించారు. వారి నివేదిక ఆధారంగా, గొర్రెలు అడవి కుక్కల దాడిలోనే మరణించాయని నిర్ధారించారు. ఇటువంటి అరుదైన సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం నుండి సహాయం అందుతుంది. గొర్రెల కాపరికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, దానికి తగిన పరిహారం అందించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని గంగారాం కోరారు .

# జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :**



ఈ నెల 24 న చొప్పదండి నియోజకవర్గంలో జరిగే జనహిత పాద యాత్ర, 25 న శ్రమదానం కార్యక్రమాల ను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు, శాసన సభ్యులు, ముఖ్యనాయ కులు పాల్గొనే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ.. రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ.. ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజక వర్గంలో మొదటి దఫా పాదయాత్ర జరుగుతుందని ఈ పాదయాత్రలో నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ నెల 24న గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగుతుందని, 25 న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం ఉంటుందని ఈ రెండు రోజులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని ఇది మంచి అవకాశంగా భావించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్, సీనియర్ నాయకులు సమద్ నవాబ్, చర్ల పద్మ, దన్న సింగ్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client is intending to purchase the below-mentioned Schedule Property from its absolute owner MISS. HAYFAA SULTANA ABDUL HAMEED, D/O MOHAMMED ABDUL HAMEED, residing at House No. 2-3-71 to 73, Nallagutta masjid lane Ramgopalpet Secunderabad, TG-500003.

**SCHEDULE OF PROPERTY**

Extent: 300 Sq. Yards
Location: Plot No. 21, in the layout approved by HUDA permit Bearing no. 12497/MP2 in SURVEY NO. 39/part,40 part & 42 part situated at SATELLITE TOWN Shamshabad V& M municipality RR Dist, Telangana.

If any person(s) has/have any objection, claim, right, title, interest, or dispute whatsoever in respect of the above-mentioned Schedule Property and the intended sale transaction, they are hereby required to submit their objections/claims in writing along with relevant documentary proof to the undersigned within Seven (7) days from the date of publication of this notice.

In the event no such objections/claims are received within the stipulated time, it shall be presumed that there are no claims/objections/disputes over the Schedule Property, and my client shall proceed with the purchase of the said property from the owner. Thereafter, no claims/objections/disputes shall be entertained in respect of the Schedule Property.

**Sd/-**
**(K. Santosh Kumar)**
**Advocate**
**Plot No. 3-7-187, Nalanda Nagar, Attapur Post, Ranga Reddy District - 500048**
**Mobile: 98483 33840,9985078786.**

# కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కి ఎస్సీ కమిషన్ నోటీసు జారీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి) :** పల్వంచ గ్రామం, కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా భూములుగా మార్చిన అంశంపై మధుసుధాన్ అనే సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదును గమనించి, జాతీయ ఎస్సీ కమిషన్ కలెక్టర్‌కి నోటీసు జారీ చేసింది. పాల్వంచ గ్రామంలో పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ప్రభుత్వ భూములు స్థానిక అధికారుల ప్రభావం వల్ల మాయచేసి పట్టా భూములుగా రిజిస్టర్ చేయబడ్డాయి. ఈ అక్రమ చర్యల వలన నిజమైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు తమ హక్కులను కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఎస్సీ కమిషన్ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం నోటీసు పంపి, 30 రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. నివేదికలో కేసు వివరాలు, ఎఫ్ఐఆర్‌లు, నిందితుల వివరాలు, తీసుకున్న చర్యలు, లబ్ధిదారులకు నష్టపరిహారం వంటి అంశాలు తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది. ఈ నోటీసు ద్వారా ప్రజల హక్కులు కాపాడబడతాయని. అలాగే అక్రమ పట్టా రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, మళ్ళీ అసలు లబ్ధిదారులకే భూములు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు.



## త్వరలో బిఆర్ఎస్ పార్టీలోకి విజయభారతి

**బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా**

**ఆర్మూర్, ఆగస్టు 22 (జనంసాక్షి) :**
బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో త్వరలో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆలూరు మండల కేంద్రంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాద్‌లో జరగనున్న బీఆర్ఎస్ భవన్ లో, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో తాను అధికారికంగా పార్టీలో చేరనున్నట్లు చెప్పారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఏ పార్టీతో వ్యక్తిగత విభేదాలు లేవని, ఆలూరు గంగారెడ్డి బిడ్డగా, ప్రజల సమస్యలపై పోరాడేందుకే బిఆర్ఎస్ వైపు అడుగు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి
- కలెక్టర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనం సాక్షి) :**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, కలెక్టర్ ఆర్. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాల్ద గ్రామంలో 12 లక్షల రూపాయలతో అంగన్‌వాడీ భవనం, డిచ్‌పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రైతు పెద్ద ఒడ్డెన్నకు పశువుల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, పశువుల కొట్టాలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫారాలు వంటి పనులు చేపడుతున్నామని, నిజామాబాద్ రూరల్‌లోనే 33 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం ఏకకాలంలో ప్రారంభమైందని వివరించారు.





పేదల సంక్షేమం, పల్లెల ప్రగతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తూ, సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నామని, మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయిస్తామని, మహిళా సాధికారత కోసం పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ యూనిట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మహిళా మార్టులు కేటాయిస్తున్నామని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నూతన పథకాలతో వివిధ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని, భూభారతి చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్‌తో పరిష్కరిస్తున్నామని, సాదా బైనామా, పీ.ఓ.టీ భూముల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని, లబ్ధిదారులు అనవసర ఖర్చులతో అప్పుల ఊబిలో కూరుకోవద్దని సూచించారు. రానున్న వారం రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించే చర్యలు తీసుకుంటున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# తనిఖీలు సరే... బిల్లుల చెల్లింపేది?

## నెలలు తరబడి డైట్ బిల్లుల చెల్లింపులో జాప్యం

## అప్పుల పాలవుతున్న సంక్షేమ అధికారులు

- అధిక వడ్డీలకు తీసుకొచ్చి పిల్లలకు భోజనం
- అధికారులు గుర్తించిన సమస్యలకు పరిష్కారం ఎన్నడో..

**ఖమ్మం, (జనం సాక్షి ) :**
ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో బసచేస్తూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. అందుకోసం ప్రతినెల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఫలితంగా గతంలో ఎన్నరు లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లలకు నాణ్యతమైన, పౌష్టికాహారం అందుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా నాణ్యమైన భోజనం అందించేందుకు వసతి గృహ సంక్షేమ అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. పిల్లలకు భోజనం అందించాలంటే మొదటగా పెట్టుబడి పెట్టాలి. గురుకులాల్లో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. నాణ్యమైన భోజనం తయారీకి అవసరమైన వస్తువుల సరఫరా కోసం టెండర్లను ఆహ్వానించడంతో గుత్తేదారులు వాటిని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మాత్రం పూర్తిస్థాయిలో టెండర్లు పిలవకపోవడంతో పెట్టుబడి పెట్టాల్సిన భారం వసతి గృహ సంక్షేమ అధికారులపై పడుతుంది. అయినప్పటికీ సంక్షేమ అధికారులు తమ జీతాలను సైతం ఖర్చుచేసి విద్యార్థులకు భోజనం అందించడంతోపాటు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందుకోసం ఒక్కొక్క సంక్షేమ అధికారి ప్రతినెల లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి.

**బిల్లుల చెల్లింపులో జాప్యం.. ఆర్థిక ఇబ్బందుల్లో సంక్షేమ అధికారులు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఒక్కొక్క సంక్షేమ అధికారి ఇప్పటికే లక్షల్లో ఖర్చు చేశారు. ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో నాలుగు నెలలుగా, ఎస్టీ వసతి గృహాల్లో ఆరు నెలలుగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఫలితంగా ఒక్కొక్క వసతి గృహ సంక్షేమాధికారి 10 లక్షల నుండి 20 లక్షల వరకు తమ జీతం ఖర్చు చేయడమే కాకుండా, అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి వసతిగృహాల్లో పాలన సాఫీగా సాగిస్తున్నారు. దీంతో వారిపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టే పరిస్థితి కూడా లేకుండా పోయింది. అయినప్పటికీ ఆ బాధలు భరిస్తూ పిల్లలకు మాత్రం ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటున్నారు. వీరి ఆర్థిక ఇబ్బందులు అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి.

**తనికీలు సరే.. బిల్లులు ఏవి..?**

ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో కుంగిపోయి ఉన్న వసతి గృహ సంక్షేమాధికారులపై వసతి గృహాల పరిశీలన పేరుతో చేస్తున్న విజిట్లు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. బిల్లుల చెల్లింపు గురించి ఎవరు మాట్లాడకపోగా, వసతి గృహాల పరిశీలనకు వచ్చిన అధికారులు సైతం వసతి గృహాల్లో సమస్యలు ఉన్నాయంటూ, మెనూ సక్రమంగా అమలు కావడం లేదంటూ, మెనూ లో సూచించిన విధంగా అదే రకమైన కూరగాయల కూర లేదంటూ రిపోర్టులు తయారుచేసి జిల్లా కలెక్టర్ కు పంపిస్తున్నారు. ఇది చూసిన కలెక్టర్ సంక్షేమ అధికారులకు మెమోలు ఇస్తున్నారు. నెలలు తరబడి లక్షల్లో పేరుకుపోయిన బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్న సంక్షేమ అధికారులకు ఈ తనికీలు ములిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారయ్యాయి. విద్యార్థులకు వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం అధికారుల బాధ్యత అయినప్పటికీ, వాటిని సమకూర్చాల్సిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఉంది. జిల్లా అధికారులు ప్రస్తుతం వసతి గృహ సంక్షేమ అధికారులు పడే ఆర్థిక ఇబ్బందులు, చెల్లిస్తున్న అధిక వడ్డీలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం లేకపోలేదు. ఇది ఇలా ఉంటే గత నెల వసతిగృహాల పరిశీలనకు గత నెల వచ్చిన అధికారులు విద్యార్థులకు అందించే సౌకర్యాలతో పాటు వసతి గృహంలో ఉన్న మైనర్ రిపేర్లను గుర్తించారు. ఇది గడిచి నెలరోజులు అవుతున్నప్పటికీ వాటిని మరమ్మతులు చేసేందుకు మాత్రం నిధులు కేటాయించలేదు. వీటిని కూడా వసతి గృహ సంక్షేమ అధికారులే చేయించాల్సిన దుస్థితి నెలకొంది. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం ఇస్తున్న ఖమ్మం ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆందోళనకు దిగుతామని విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు.

# 27 వేల చోట్ల చెత్త తొలగించిన హైడ్రా

- 810 చోట్ల నేలకొరిగిన చెట్ల తొలగింపు
- నిరంతరాయంగా పనులు.. లారీల కొద్దీ పూడిక తరలింపు

**హైదరాబాద్, ఆగస్టు 22 (జనం సాక్షి) :**
వర్షం పడినప్పుడు వరద తొలగింపు.. మిగతా సమయంలో పూడికను తొలగించడం పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. వర్షాకాలం ఆరంభానికి ముందు నుంచి పూడిక తొలగింపు జరుగుతుండగా.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు అందుబాటులోకి వచ్చిన జులై 1వ తేదీ నుంచి హైడ్రా కార్యక్రమం మరింత వేగాన్ని అందుకుంది. ఇలా ఇప్పటి వరకూ 15665 క్యాచ్‌పిట్లను హైడ్రా క్లీన్ చేసింది. 359 కల్వర్టులలో పూడికను హైడ్రా తొలగించింది. 1670 చోట్ల నాలాల్లో చెత్తను బయటకు తీసి తరలించింది. ఇలా 4609 వాటర్ లాగింగ్ పాయింట్లను హైడ్రా క్లియర్ చేసింది. వీటికి తోడు.. వర్షాల వేళ 4974 ప్రాంతాల్లోపేరుకుపోయిన చెత్త ను తొలగించింది. ఇలా మొత్తం 27,272 చోట్ల చెత్త, పూడిక తొలగింపు పనులను జులై ఆరంభం నుంచి ఆగస్టు 21వ తేదీ వరకూ చేసింది.

**810 పడిపోయిన చెట్లను తొలగించిన హైడ్రా**
వర్షం పడిందంటే చాలు నగరంలో చెట్లు నేలకొరుగుతున్నాయి. రహదారులకు అడ్డంగా పడి వాహన రాకపోకలకు, విద్యుత్ సరఫరాకు అంతరాయంగా మారుతున్నాయి. జోరున వర్షం పడుతుండగానే పడిపోయిన చెట్లను తొలగించాల్సిన పరిస్థితి. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడినప్పుడు హైడ్రా భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితులుంటే.. బైకులపై వెళ్లి చెట్టు కొమ్మలను కట్ చేసి తొలగించేలా హైడ్రా చర్యలు తీసుకుంది. జులై 1వ తేదీ నుంచి మొత్తం 810 చెట్లను తొలగించింది హైడ్రా. భారీ వృక్షాలు పడినప్పుడు డీఆర్ ఎఫ్ వాహనాలు రంగంలోకి దిగి తొలగిస్తాయి. వీటికి తోడు గణేష్ ఉత్సవాలు సందర్భంగా విగ్రహాలు తరలించినప్పుడు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను హైడ్రా తొలగిస్తోంది.



**తలాబ్ చంచలంలో చెత్త తొలగింపు**
మలక్‌పేట, డబీర్‌పురా దర్వాజా దగ్గర గల గంగా నగర్ నాలలో భారీగా పోగైన చెత్తను హైడ్రా తొలగించింది. ఒకే రోజు 15 ట్రక్కుల చెత్త ఇక్కడి నుంచి తరలించారు. అల్వాల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, టోలిచౌకి, తలాబ్‌చంచలంలో పెద్దయెత్తున పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. %జీజదీ% సహాయంతో నాలా రిటైనింగ్ వాల్ దగ్గర పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించారు. అమీర్‌పేట మైత్రి వనం వద్ద ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకువచ్చిన చెత్తను తొలగించే పని నిరంతరంగా సాగుతోంది. ఇక్కడ శాశ్వత పరిష్కారం దొరికే వరకూ ఈ ప్రక్రియను కొనసాగించి.. వరద నిలవకుండా చర్యలు తీసుకుంటోంది. టోలీచౌక్ ప్రాంతంలో బుల్కాపూర్ నాలాతో పాటు.. గౌరీశంకర్ బస్తీలో నాలాల క్లీనింగ్ దాదాపు పూర్తి కాగా.. పాతబస్తీలోని తలాబ్‌చంచలన్ ప్రాంతంలో నాలాలోని పూడికను తొలగించడం కొనసాగుతోంది. మొత్తమ్మీద ఈ ఏడాది వర్షాల వేళ చాలా వరకూ ప్రయాణికులకు, నివాసితులకు ఇబ్బందులు లేకుండా హైడ్రా జాగ్రత్త పడింది.

# త్వరలో జోగులాంబ ఆలయానికి పూర్వ వైభవం

## రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం

- రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభం
- జోగులాంబ ఆలయ పునరుద్ధరణ కమిటీ సమావేశంలోనిర్ణయం

**మహబూబ్‌నగర్ ఆగస్టు 22 (జనం సాక్షి) :** జిల్లాలోని జోగులాంబ ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ, ఐదవ శక్తి పీఠం పునరుద్ధరణ కమిటీ శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, ధార్మిక సలహాదారు స్థపతి గోవింద హరి, మూర్తి, రోడ్లు-భవనాలు, ఆర్కియాలజీ, ఎండోమెంట్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.
రూ. 4.9 కోట్లతో తక్షణమే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని, మూడు దశల్లో ఈ పనులు చేపట్టాలని నిర్ణయించారు. హైవేలపై సైనేజ్ బోర్డులు, అవెన్యూ ప్లాంటేషన్, సౌండ్ అండ్ లైట్ షో, బస్ స్టాండ్ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని చిన్నారెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో యాగశాలలు, గోశాల, పెద్ద మ్యూజియం, సీసీటీవీలు, కార్ పార్కింగ్, ప్రవచన కేంద్రం వంటి నూతన నిర్మాణాలను ఆలయ పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా చేపట్టాలని నిర్ణయించినట్లు వివరించారు.

## ఈ నెల 24 న చిత్ర కళా పోటీలు

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 22(జనంసాక్షి):** హనుమకొండలో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించినప్పటి నుండి నెల నెల ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్న చిత్రకళా పోటీల్లో భాగంగా 25వ డ్రాయింగ్ పోటీలు ఈ నెల 24 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు హనుమకొండ లోని తనిష్క్ జ్యువెలరీ ఏసీ కాన్ఫరెన్స్ హాల్ లో జరగనున్నాయి.79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డ్రీం ఇండియా (భవిషత్తులో భారత్) అనే అంశం మీద ఈ పోటీలు జరుగుతాయని.. ఈ సారి 79౦79౦ మందితో రికార్డు నెలకొల్పాలని... దార్ల బుక్ అఫ్ రికార్డు ను సొంతం చేసుకునే దిశగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు.. డ్రాయింగ్ తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరు దేశభక్తి తో ఐ లవ్ మై ఇండియా అనే నినాదాన్ని 79 సార్లు జెండా రంగులతో రాసే విధంగా మరొక టాస్క్ ని ఇస్తున్నట్టు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి దార్ల బుక్ అఫ్ రికార్డు సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ అందిస్తున్నామని మరిన్ని వివరాలకు 8143643337 లో సంప్రదించాలని సూచించారు.



## ప్రభుత్వ హామీల అమలుకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం

### పింఛన్ పెంపు వరకు పోరాటం

**ఖమ్మం :** ఖానాపూర్‌లోని ఏఎంకె ఫంక్షన్ ప్లాజాలో శుక్రవారం నిర్వహించిన వికలాంగుల నియోజకవర్గ స్థాయి సింహగర్జన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని, దీనిపై ఎమ్మార్పీఎస్ యుద్ధం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, పింఛన్ పెంచే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటాలు ఆపదని హెచ్చరించారు. రాజధాని నగరంలో త్వరలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పింఛన్‌దారులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అనుసరించి పింఛన్ పెంపుతో పాటు పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సమయంలో పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రతిపక్ష నాయకులు నిష్క్రియంగా ఉన్నా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు ఆగవని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి పింఛన్‌దారులు, పింఛన్‌దారుల పోరాట సమితి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్.బిఐటి అటానమస్ కళాశాలలో ఘనంగా

# ముగిసిన ఓరియంటేషన్ కార్యక్రమం





**ఖమ్మం ఆగస్టు 22 (జనం సాక్షి) :**
స్థానిక స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బిఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సహస్ర అవధాని పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని కృత్రిమ మేధా యుగములో ఇంజనీరింగ్ విద్య అనే అంశంపై మాట్లాడారు. కృత్రిమ మేధను మీట ద్వార నియంత్రిచవచ్చు కాని మనిషి యొక్క మనసును నియంత్రిచడం క్లిష్టమైనదని తనకు తానుగ కూడా అదుపు చేయలేని స్థితిలో ఉంటుందని, మంచి అలవాట్ల అభ్యాసంతోనే అది సాధ్యమని, దుర్వ్యసనాల వల్ల నిజ జీవితంలో సంబంధాలు, ఆప్యాయతలు కోల్పోతామని, భావి పౌరులుగా వాటిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.క్రృత్రిమ మేధను బానిసగా చేసుకొని జాగ్రత్తగా సమాచారా సాంకేతికతను పెంపొందించుకోవడానికి, విద్యాభివృద్ధికి సమాజభివృద్ధికి తోడ్పడాలని, క్రృత్రిమ మేధకు బానిసగా మారకూడదని, క్రృత్రిమ మేధ యుగంలో సర్వర్ సమస్య తలెత్తితే వ్యవస్థ అంతా స్తంభించి పోతుందని, మానవ మేధస్సు పూర్తిగా దానిపైన ఆధారపడ కూడదని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారిని వివిధ రంగాలలో ప్రోత్సాహించాలని, ఏ మంత్రానికి ఉపయోగపడని అక్షరము ఉండదని అదే విధంగా దేనికి పనికి రాని మనిషి కూడ ఉండదని తెలియజేశారు.సంపాదనే ధ్యేయంగా ఇంజనీరింగ్ విభాగలను ఎంచుకోకుండా తమ మేధస్సుకు మనసుకు అనుగుణమైన రంగాలను ఎంచుకోవడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని, కష్టపడకుండా సంపాదించాలనే చెడు ధోరణికి యువత ఆకర్షితులు అవుతున్నారని తద్వారా కృత్రిమ మేధ యుగములో సైబర్ దోపిడీకి బలవుతున్నారని, సోషల్ మీడియా ద్వారా పావు వంతు ఉపకారం ఉంటే ముప్పావు వంతు అపకారం తలపెడుతుందని, ఈ ప్రస్తుత కృత్రిమ మేధ యుగంలో అవసరం మేరకు మాత్రమే మొబైల్ వాడకం ఉండాలని, మధ్యేమార్గంగా ఉంచుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రకృతికి దగ్గరగా ఉండడం ద్వారా ప్రశాంతత ను పొంది వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గండాల కృష్ణ మాట్లాడుతూ, తమ కళాశాల ను ఎంచుకున్న తల్లితండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజెసారు. తమపై ఉంచిన నమ్మకానిని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని, తదనుగుణంగ ప్రణాళిక లను సిద్ధం చేస్తామని తెలిపారు. విద్యార్థుల వృత్తి నైపున్యాలను పెంచడానికి ఇన్ఫోసిస్, విప్రో, ఐబియం, ఐసిటి, టాస్క్ అకాడమీ మొదలగు వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా॥ఎజి.ధాత్రి తెలిపారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగ ర్హత పొందేవిధంగా తీర్చి దిద్దేల తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రపంచ పోకడలకు అనుగణంగ విద్యార్దులకు శిక్షణను అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎజి.రాజ్ కుమార్ తెలిపారు. జ్ఞానం తో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, హెచ్.ఒ. డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జీవో 49 రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం

### బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్,ఆగస్టు 22(జనం సాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలో జీవో 49ని రద్దుచేసి సంబంధిత పోడు భూముల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజేఎల్పి నేత ఏలేటి మహే శ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ చేపట్టిన సత్యాగ్రహ నిరవధిక దీక్షకు శుక్రవారం బిజెపి శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డితో పాటు, పాయల శంకర్,పైడి రాకేష్ రెడ్డి,వెంకట రమణారెడ్డిలు సంఘీభావం ప్రకటించారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 49 ని తీసుకువచ్చి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన అన్నారు.దేనికోసం రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30 తేదీన జీవో 49 మీద సంతకం చేశారన్నారు.గిరిజనులకు పునరావాసం కల్పిస్తామని చెప్పి,గిరిజన బిడ్డలను అడవి నుండి దూరం చేసే ప్రయత్నంలో ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు.పోడు భూములకు పట్టాలిస్తానని గిరిజనులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు.గత ఐదు రోజుల నుండి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ నిరవధిక దీక్ష చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల పొడు భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరొకసారి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## మ్రా అమ్మ చావుకి జైలు అధికారులే కారణం !

### పెండ్లి సుచరిత కూతురు సుసిక్షిత ఆరోపణ

**నర్సంపేట ఆగస్టు 2 2 (జనం సాక్షి) :** మా అమ్మ చావుకి కారణం జైలు అధికారులే అని పెండ్లి సుచరిత కూతురు సుసిక్షిత గురు వారం ఆరోపించారు. చావుకి కారణం అయిన జైలు అధికారినిపై హత్య కేసు నమోదు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ నెల 12 వ తేదీన సుబేదారి పోలీస్ లు కస్టడీకి తీసుకెళ్లి వ్యభిచారం నేరం కేసులో 13 వ తేదీన నర్సంపేట మహిళా సబ్ జైలుకి తరలించా రన్నారు. జైలు అధికారులే 7 రోజులు చిత్ర హిం సలకు గురి చేశారని, తద్వారా మా అమ్మ మర ణించిందని, పలువురు మహిళా ఖైదీల ద్వారా తనకు తెలిసిందని సుసిక్షిత వినతి పత్రం లో పేర్కొన్నారు. మా అమ్మది హత్యగా భావిస్తున్నానని, మా అమ్మ హత్యకు కారణమైన జైలు అధికారులపై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.




# ఏసీబీ వలలో అవినీతి చేపలు

- ఆదిలాబాద్, వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్‌లపై ఏసీబీ దాడులు
- లంచం తీసుకుంటూ అధికారులకు చిక్కిన వైనం

**హైదరాబాద్, (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాలో రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖకు చెందిన సంయుక్త సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస రెడ్డి, ఫిర్యాదుదారుని భార్య పేరిట ఉన్న గృహాన్ని బహుమతి డీడ్‌గా నమోదు చేయడానికి అధికారిక సహాయం చేసేందుకు రూ.5,000 లంచం డిమాండ్ చేసి, తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అదే విధంగా, రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఎస్. రాజేష్ కుమార్ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం రూ.1,00,000 లంచం డిమాండ్ చేసి, మొదటి విడతగా రూ.70,000 తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. రాజేష్ కుమార్ ఆదేశాల మేరకే నాగోల్‌లో నివసిస్తున్న కె. రమేష్ అనే ప్రైవేట్ దస్తావేజు రచయిత ఈ లంచం స్వీకరిస్తుండగా, అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్ని అతడిని అరెస్టు చేశారు. రమేష్ తాను సబ్ రిజిస్ట్రార్ ఆదేశాలతోనే డబ్బు తీసుకున్నట్లు అంగీకరించడంతో ఇద్దరినీ ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత రెండు గంటలుగా ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. ఈ దాడుల సమయంలో డాక్యుమెంట్ రైటర్లు తమ షాపులకు తాళాలు వేసి పరారయ్యారు. లంచం డిమాండ్‌కు సంబంధించిన ఫిర్యాదులపై సమాచారం అందించేందుకు ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయవచ్చని ఏసీబీ అధికారులు సూచించారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న ఫుట్‌బాల్ ప్లేయర్

- ఖమ్మం ఫుట్‌బాల్ చరిత్రలో అరుదైన ఘనత
- రషీద్‌కు డాక్టరేట్ పట్ల మైనారిటీ వర్గాల్లో హర్షాతిరేకాలు



**ఖమ్మం (జనంసాక్షి) :** నగరానికి చెందిన ఒక ఫుట్‌బాల్ ప్లేయర్ పిహెచ్‌డీ పట్టా అందుకు న్నాడు. ఖమ్మం ఫుట్‌బాల్ చరిత్రలో ఒక ఆటగాడు డాక్టరేట్ పొందడం ఇదే ప్రథమం కావడం విశేషం. ఖమ్మం నగరం బి కే బజార్‌కు చెందిన ఎం.ఏ. రషీద్ ఈ అరుదైన ఘనతకు నాందీ పలికాడు. ఆగస్టు 21న అనగా గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఉస్మానియా విశ్వ విద్యాలయం కాన్వొకేషన్ కార్యక్రమంలో శారీరక విద్య విభాగంలో రషీద్ పి.హెచ్.డి. పట్టా అందుకోవడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొగలారం ఆధ్వర్యంలో రషీద్ ఈ గౌరవ పీ.హెచ్.డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. రషీద్ తండ్రి మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రభుత్వ ఉద్యోగి. విద్యుత్ శాఖలో పని చేసి రిటైర్ అయ్యారు. చిన్ననాటి నుంచి శ్రమించే మనస్తత్వం కలిగిన రషీద్ చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తూ ఉండేవాడు. జీవితంలో ఏదైనా ఒక ప్రత్యేకతను సాధించాలన్న పట్టుదలతో కష్టపడి తన ప్రతిభను చాటేవాడు. తాజాగా అతనికి పీ.హెచ్.డీ పట్టా దక్కడంతో ఖమ్మం ఫుట్ బాల్ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. కాగా ఖమ్మం నగరానికి చెందిన ఒక మైనారిటీ యువకుడు పీ.హెచ్.డీ డాక్టరేట్ పట్టా పొందడం పట్ల ఖమ్మంలోని మైనారిటీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. అవామీ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ చైర్మన్ హాఫీజ్ మహ్మద్ జవ్వాద్ అహ్మద్ డాక్టరేట్ సాధించిన రషీద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గత ప్రభుత్వమిచ్చిన జీవో 28కు నిరసనగా నేడు బ్లాక్ డే

- పిలుపునిచ్చిన టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్
- మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్



**ఖమ్మం (జనం సాక్షి) :**
ఖమ్మం జిల్లాలో టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో ఆగస్టు 23న బ్లాక్ డే నిర్వహించి, 2014లో గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.28కు నిరసన తెలపాలని జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. ఈ రోజున సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగుల సమావేశంలో శశిధర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది సీపీఎస్ ఉద్యోగులు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, పాత పెన్షన్ పునరుద్ధరణ జరుగుతుందని ఆశించారని తెలిపారు. అయితే, నూతన రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసే అవకాశం వచ్చినప్పటికీ, గత ప్రభుత్వం ఎటువంటి సంప్రదింపులు లేకుండా పీఎఫ్ఆర్‌డీఏతో ఒప్పందం చేసుకొని, 2014 ఆగస్టు 23న జీవో నం.28 జారీ చేసి ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని విమర్శించారు. ఈ జీవోకు వ్యతిరేకంగా గత పదేళ్లుగా టీఎస్ సీపీఎస్ ఈయూ అవిశ్రాంతంగా పోరాటం చేస్తోందని, ర్యాలీలు, బహిరంగ సభల ద్వారా ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేస్తూ, డెత్-కమ్-రిటైర్మెంట్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ వంటి సాధనలు సాధించిన ఏకైక సంఘమని శశిధర్ గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న ప్రభుత్వం సీపీఎస్ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జనంసాక్షి www.janamsakshi.org
శనివారం 23 ఆగస్టు 2025

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

- కెటిఆర్‌కు రాజకీయంగా మెజార్టీ లేదు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు



హైదరాబాద్, ఆగస్ట్ 22 (జనంసాక్షి) : కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ-ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ వైఖరులను టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# మహిళా పోలీస్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- శాంతి భద్రతల సంరక్షణలో రాష్ట్రం నెంబర్ వన్..
- పోలీస్ సిబ్బంది జీవితాలు పణంగా పెట్టి సేవలందిస్తున్నారు
- శాంతిభద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం
- విద్యా విధానంలో కొత్త ఒరవడి



హైదరాబాద్ (జనంసాక్షి) : మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసు తో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాల యాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకు రావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభు త్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపా యల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తు న్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు. సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. భవిష్యత్తు లోనూ మరిన్ని వర్క్ షాప్ లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

- భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి
- కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం



హైదరాబాద్, ఆగస్ట్22 (జనంసాక్షి) : ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు-అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లోలో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు-ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లోలో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగుల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



# త్వరలో జోగులాంబ ఆలయానికి పూర్వ వైభవం

- రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం
- రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభం
- జోగులాంబ ఆలయ పునరుద్దరణ కమిటీ సమావేశంలో నిర్ణయం
- పాల్గొన్న చిన్నారెడ్డి, శైలజా రామయ్యర్, వెంకట్రావు, గోవింద హరి

హైదరాబాద్ (జనంసాక్షి) : జోగులాంబ ఆలయానికి త్వరలోనే పూర్వ వైభవం కల్పించాలని, అందుకు రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ ఐదవ శక్తి పీఠం జోగులాంబ ఆలయ పునరుద్దరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారి అధ్యక్షతన జరిగిన జోగులాంబ ఆలయ పునరుద్దరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ గారు, కమిషనర్ వెంకట్రావు గారు, ధార్మిక సలహాదారు, స్థపతి గోవింద హరి గారు, మూర్తి గారు, రోడ్లు, భవనాలు, ఆర్కియాలాజీ, ఎండోమెంట్స్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జోగులాంబ ఆలయ పునరుద్దరణ కోసం రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభించాలని, ఆలయ పునరుద్దరణ పనులు మూడు దశలలో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. హైవేలలో సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, సౌండ్ అండ్ లైట్ షో, బస్ స్టాండ్స్ నిర్మాణాలు వెంటనే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో యాగ శాలలు, గోశాల, పెద్ద మ్యూజియం, సీసీటీవీ లు, కార్ పార్కింగ్, ప్రవచనం కేంద్రం, ఆలయ పురాతన కట్టడాలకు ఇబ్బంది కలిగించకుండా నూతన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి వివరించారు.



# పవన్‌తో అటవీ సిబ్బంది భేటీ

అమరావతి, ఆగస్ట్22 (జనంసాక్షి) : శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్ధరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్‌ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీ-డీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు.

# డికెకు సిఎం పదవి దక్కేనా?

నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి

అంతుచిక్కని కాంగ్రెస్ తీరు



బెంగళూరు, ఆగస్ట్22 (జనంసాక్షి) : కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమార్ నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్ధరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతిస్తాం?

రాధాకృష్ణన్ ను కలిసి అభినందించిన చంద్రబాబు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 22 (జనంసాక్షి) : దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీలో శుక్రవారం సీఎం ఆయన్ను కలిసి అభినందించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?అని చంద్రబాబు అన్నారు. కూటమికి కట్టుబడి వెళతామని అన్నారు. ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను గెలిపిస్తామని అన్నారు.

# బిజెపికి బీ టీమ్‌గా వైసిపి

ముసుగు తొలగిందన్న షర్మిల



విజయవాడ, ఆగస్ట్ 22 (జనంసాక్షి) : బిజెపికి వైసిపి పార్టీ బిటీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. బిజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్ధతుతో మరోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు. ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా?, తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైసిపి చెప్పాలని షర్మిల నిలదీశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370